

ఆప్ రెబెల్ ఎంపీలపై అనర్హత కత్తి!


# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక




ముంబైలో చంద్రబాబుకు 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డు ప్రదానం


పచురణ: కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 59 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, ఆదివారం 26-04-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## నాకు మరో అవకాశం దక్కడం

# నా అదృష్టం

- ముంబైలో 'బెస్ట్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్-2025' అవార్డు అందుకున్న సీఎం చంద్రబాబు
- సైబరాబాద్ తర్వాత అమరావతి రూపంలో మరో నగరాన్ని నిర్మించే అవకాశం దక్కిందని వెల్లడి
- హైదరాబాద్‌ను మించిన నగరంగా, ఫ్యూచర్ సిటీగా అమరావతిని తీర్చిదిద్దుతామని స్పష్టీకరణ
- మోదీ ఒక రిఫార్మర్, పెర్ఫార్మర్, విన్నర్ అని ప్రశంస
- గ్రీన్ ఎనర్జీ, ఏఐ, జనాభా నిర్వహణ వంటి భవిష్యత్ ప్రణాళికలను వివరించిన చంద్రబాబు



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సైబరాబాద్‌ను నిర్మించి దేశానికి ఒక టెక్నాలజీ రాజధానిని అందించిన తనకు, రాష్ట్ర విభజన అనంతరం అమరావతి రూపంలో మరో నగరాన్ని నిర్మించే అద్భుతమైన అవకాశం దక్కిందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఇది తన అదృష్టంగా భావిస్తున్నానని, అమరావతిని కేవలం ఒక రాజధానిగా కాకుండా, భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలిచే 'ఫ్యూచర్ సిటీ'గా తీర్చిదిద్దుతామని ఆయన స్పష్టం చేశారు. ముంబైలో ప్రతిష్ఠాత్మక 'ఎకనమిక్ టైమ్స్' సంస్థ నిర్వహించిన ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానోత్సవంలో చంద్రబాబు పాల్గొన్నారు.

2లో

## ఎంత చెప్పినా మారట్లేదని మంత్రి లోకేశ్ ఆగ్రహం

- ★సీఎం చంద్రబాబు పాత వీడియో వైరల్
- ★సీఎం చంద్రబాబు పాత వీడియో సోషల్ మీడియాలో మళ్లీ వైరల్
- ★ఉద్యోగం అడిగిన యువకుడికి ఆటో ఇస్తామన్నట్లు తప్పుడు ప్రచారం
- ★ఇది వైసీపీ పనేనంటూ మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం
- ★రెండు వేర్వేరు సంఘటనలను కలిపి వీడియో ఎడిట్ చేశారని స్పష్టీకరణ
- ★ఇలాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిక



ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకు సంబంధించిన పాత వీడియో ఒకటి మరోసారి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఉద్యోగం అడిగిన యువకుడికి చంద్రబాబు ఆటో ఇస్తానన్నట్లుగా ఎడిట్ చేసిన ఈ వీడియోపై మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ తప్పుడు ప్రచారాలకు పాల్పడుతోందని, ఇలాంటి చర్యలను ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. విషయం ఏమిటంటే.. మార్చి 30న నాయుడుపేట పర్యటనలో సీఎం చంద్రబాబు - మిగతా 2 లో

## జూన్ నాటికి అనకాపల్లి వరకు పోలవరం జలాలు



- ఉత్తరాంధ్ర నీటి సమస్యలు తీర్చడంలో గోదావరి జలాలు అత్యంత కీలకమన్న నిమ్మల
- జూన్ నాటికి అనకాపల్లి వరకు గోదావరి జల్లాలు తరలించాలని సీఎం ఆదేశించారని వెల్లడి

పనుల్లో జాప్యాన్ని సహించేది లేదని ఏజెన్సీలకు వార్నింగ్ ఉత్తరాంధ్ర జిల్లాల సాగు,- మిగతా 2 లో

## మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు నివాసంలో సిట్ సోదాలు అక్కడే విచారణ!

- ఏపీ మద్యం రవాణా స్కామ్ కేసులో మాజీ మంత్రి కారుమూరి విచారణ
- హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో నాలుగు గంటల పాటు ప్రశ్నించిన సిట్



2 లో..

ప్రభుత్వానికి రూ.250 కోట్ల నష్టం వాటిల్లినట్లు ఆరోపణలు కారుమూరి, ఆయన కుమారుడిపై కేసు నమోదు చేసిన అధికారులు

## ఇరాన్ తో చర్చల కోసం పాకిస్థాన్ వెళ్లొద్దు



2 లో..

- అమెరికా బృందానికి ట్రంప్ ఆదేశం
- ఇరాన్‌తో చర్చల కోసం పాకిస్థాన్‌కు వెళ్లాల్సిన ప్రతినిధుల పర్యటన రద్దు
- ఇరాన్ నాయకత్వంలో గందరగోళం ఉందని ట్రంప్ విమర్శ
- అమెరికాతో నేరుగా భేటీ అయ్యేది లేదని ఇరాన్ ముందే స్పష్టం చేయడం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఇరాన్‌తో చర్చల నిమిత్తం తమ ప్రతినిధుల

## ట్రంప్ పదేపదే

# మాటల దాడి

- చేస్తున్నా భారత్ ఆచితూచి స్పందించడానికి కారణమేంటి?
- అమెరికా సుప్రీంకోర్టులో సవాల్ చేశారు
- భారత్, అమెరికా, డోనల్డ్ ట్రంప్ వ్యాఖ్యలుపాటో సోర్స్
- అవి భారత్ - అమెరికా సంబంధాల వాస్తవికతలను ప్రతిబింబించవు



2లో

భారత్, చైనాలను 'భూతల నరకకూపాలు'గా అభివర్ణిస్తున్న ఒక పోస్ట్‌ను అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ 'ట్రూత్ సోషల్'లో షేర్ చేశారు. అమెరికాలో అక్రమ వలసల గురించి చేసిన

## అందుకే ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి బయటకు వచ్చాం



- కేజ్రీవాల్ విధానాల కారణంగానే బయటకు వచ్చామన్న రాఘవ్ చద్దా
- ఆమ్ ఆద్మీ పార్టీ ప్రస్తుతం సరైన మార్గంలో వెళ్లడం లేదని వ్యాఖ్య
- పార్టీ కోసం కష్టపడిన వారు వీడాల్సి వస్తోందన్న రాఘవ్ చద్దా

తనతో సహా ఏడుగురు ఎంపీలు భయంతో ఆమ్ ఆద్మీ పార్టీని వీడలేదని, కేజ్రీవాల్ విధానాల - మిగతా 2 లో

## ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసేందుకు అంగీకరించాం



- ★రెండు రోజుల సమ్మెలోనే పలుమార్లు కార్మికులతో చర్చలు జరిపామని వెల్లడి
- ★కార్మిక సంఘాల ఎన్నికలు, 11 శాతం పీఆర్సీ ప్రకటనకు అంగీకరించినట్లు వెల్లడి
- ★ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్న మంత్రి

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం సహా పలు డిమాండ్లకు తమ ప్రభుత్వం అంగీకరించిందని తెలంగాణ రాష్ట్ర మంత్రి - మిగతా 2 లో

## కవిత 'టీఆర్ఎస్' పార్టీపై కాంగ్రెస్ విమర్శలు



2 లో..

- బీఆర్ఎస్ కు టీఆర్ఎస్ తోకపార్టీ అన్న రామ్మోహన్ రెడ్డి
- బీఆర్ఎస్ లో అంతర్భాగమే టీఆర్ఎస్ అని వ్యాఖ్య
- అంతా 'గ్యాస్' అంటూ కాంగ్రెస్ నేత సెటైర్

కల్వకుంట్ల కవిత 'తెలంగాణ రాష్ట్ర సేన' (టీఆర్ఎస్)ను ప్రకటించిన కొద్దిసేపటికే రాష్ట్ర రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి.

## దేశంలోనే తొలి ప్రైవేట్ రాకెట్

- జెండా ఊపి శ్రీహరికోటకు పంపిన సీఎం రేవంత్ రెడ్డి
- నైపుణ్యాభివృద్ధితో పాటు రాష్ట్రంలో పాఠశాల విద్యా వ్యవస్థను సమూలంగా మార్చేందుకు ప్రభుత్వం
- కాలంలో రాష్ట్రం రికార్డు స్థాయిలో 117.9 శాతం ఇంజనీరింగ్ వస్తువుల
- భారతదేశ అంతరిక్ష పరిశోధనా రంగంలో సరికొత్త చరిత్ర
- 2047 నాటికి ఈ రంగంలో రాష్ట్రాన్ని ప్రపంచ అగ్రగామిగా నిలపడమే




2లో

భారతదేశ అంతరిక్ష పరిశోధనా రంగంలో సరికొత్త చరిత్ర సృష్టించేందుకు హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న స్టార్టప్ సంస్థ స్కైరూట్ ఏరోస్పేస్ సిద్ధమైంది. దేశంలోనే తొలిసారిగా ప్రైవేట్ రంగంలో పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో అత్యాధునికంగా రూపొందించిన 'విక్రమ్-1' ఆర్బిటల్ రాకెట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి జెండా ఊపి శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రానికి లాంఛనంగా సాగనంపారు. రాబోయే కొద్ది నెలల్లోనే ఈ భారీ రాకెట్ ద్వారా తొలి ప్రైవేట్ కమర్షియల్ ఉపగ్రహ ప్రయోగాన్ని ఇస్రో సహకారంతో చేపట్టనున్నారు. ఈ సంతోషకరమైన సందర్భంగా సీఎం మాట్లాడుతూ, విక్రమ్-1 పూర్తిగా హైదరాబాద్‌లోనే డిజైన్ చేసి అభివృద్ధి చేయడం మనందరికీ ఎంతో గర్వకారణం అన్నారు. 2022లో 'ప్రారంభ్' మిషన్ ద్వారా విక్రమ్-ఎస్ సబ్-ఆర్బిటల్ రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించిన ఈ సంస్థ, అతి తక్కువ కాలంలోనే భూ

# సీఎం చంద్రబాబును కలిసిన ఆత్మ కమిటీ చైర్మన్ పైడిపాల సూరిబాబు




**కాకినాడ జిల్లా జగ్గంపేట ఏప్రిల్ 25 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా జగ్గంపేట ఆత్మ కమిటీ చైర్మన్, మల్లిసాల క్లస్టర్ ఇంచార్జి పైడిపాల సూరిబాబు శనివారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎం నిర్వహిస్తున్న "కాఫీ కబుర్లు"రెండవ రోజు సమావేశానికి హాజరైన ఆయన, వ్యవసాయ రంగానికి సంబంధించిన పలు అంశాలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ, అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ (ఆత్మ) ద్వారా రైతులకు నూతన వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తున్నామని వివరించారు. రైతులకు వ్యవసాయ ఉత్పత్తులు, నూతన యంత్రాల సమీకరణకు ప్రభుత్వం తగిన నిధులు కేటాయించాలని సీఎంకు విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. రైతులకు అన్ని విధాలుగా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం క్లస్టర్ల సమావేశంలో సీఎం మాట్లాడుతూ, రాజకీయాల్లో నిజాయితీగా ఉంటేనే విలువ ఉంటుందని, ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాలు చేయాలని, జీవనోపాధిగా చూడకూడదని సూచించారు. క్లీన్ పాలిటిక్స్‌కి కేర్ ఆఫ్ అడ్రస్‌గా తెలుగుదేశం పార్టీ ఉండాలని నాయకులకు దిశానిర్దేశం చేశారు.

# నందికొట్కూరు పట్టణంలో ఘనంగా ప్రపంచ మలేరియా దినోత్సవం...!!



**నందికొట్కూరు ఏప్రిల్ 25 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా,నందికొట్కూరు పట్టణ పరిధిలోని బైరెడ్డి నగర్,సుబ్బారావు పేట,పగిద్యాల రోడ్డు 3,అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా డాక్టర్ అనిల్ సాగర్,సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ ఆధ్వర్యంలో ర్యాలీతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనిల్ సాగర్ మాట్లాడుతూ మలేరియాను నిర్మూలించాలంటే ప్రతి ఒక్కరూ వారి ఇంటి నందు మరియు ఇంటి ఆవరణంలోమురికి నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని డ్రై డేను పాటించాలని ప్రతి ఒక్కరూ దోమతెరను వాడాలని ర్యాలీతో నిర్వహించారు. అనంతరం అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు కరుణాకర్,జగపతి నాయక్,స్టాఫ్ నర్స్ శ్రీనివాసులు,సుహాసిని ఏఎన్ఎం,ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందుగల గ్రామానికి రహదారి కల్పించాలి



**జి.మాడుగుల, ఏప్రిల్ 25 (అఖండ భూమి న్యూస్):** పెదలోచలి పంచాయతీ ఇందుగల గ్రామానికి రహదారి సదుపాయం కల్పించాలని హ్యూమన్ రైట్స్ యాంటీ కర్షన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు లకే.రామకృష్ణ తెలిపారు . జి.మాడుగుల మండలం పెదలొచలి పంచాయతీ లబ్బర్లు, ఇందుగల గ్రామాల్లో శనివారం సందర్శించారు. ఈ గ్రామలో పూర్తి స్థాయిలో రోడ్డు సదుపాయాలు లేదన్నారు. పీఎం జన్మన్ వచ్చిన ఇల్లులు, గర్భిణీ స్త్రీలకు అత్యవసరంలో ఆస్పత్రికి పోవాలన్న, విద్యార్థులు చదువుకోవాలన్న రోడ్డు సదుపాయం లేక గ్రామస్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ గ్రామాల్లో ప్రభుత్వ అధికారులు పర్యవేక్షణ చేసి తక్షణమే రోడ్డు సదుపాయం కల్పించాలని కోరారు. లబ్బర్లు గ్రామంలో స్కూల్ కి వెళ్ళే పిల్లలు సుమారు 15 మంది ఉన్నారు స్కూల్ ఏర్పాటు చేయాలన్నారు. జర్రయి క్లస్టర్ పెసా ఉపాధ్యక్షులు వంతల సన్యాసి రావు, రాజారావు, రంగారావు, సుందరావు, మోహన్ రావు, చిరంజీవి, శ్రీను, నాగేశ్వరావు, రామన్న దొర తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మలేరియా నిర్మూలనకు ప్రతిజ్ఞ అవగాహన ర్యాలీ నిర్వహణ....!!



**నందికొట్కూరు ఏప్రిల్ 25 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా తలముడిపి గ్రామంలో ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సి.మద్దిలేటి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మలేరియా వ్యాధి నిర్మూలనకు కట్టుబడి పనిచేయాలని ఆరోగ్య సిబ్బంది ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించి,మలేరియా వ్యాప్తి నివారణపై ప్రజలకు వివరించారు. దోమల పెరుగుదలను అరికట్టేందుకు ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని,పరిశుభ్రత పాటించాలని సూచించారు. జ్వర లక్షణాలు కనిపించిన వెంటనే పరీక్షలు చేయించుకోవాలని,అవసరమైన చికిత్స తీసుకోవాలని ప్రజలకు తెలియజేశారు. మలేరియా నిర్ధారణ,చికిత్స విధానాలపై సిబ్బంది వివరించారు. ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పీ. హెచ్.ఎన్ సి.కిరణ్ కుమారి,ఎంపీహెచ్వో ఎం.మహేశ్వర్ రెడ్డి,ఎం.పీ. హెచ్.ఎస్ కె.మీనాక్షి,మలేరియా హెల్త్ అసిస్టెంట్ ఏ.రాజు,ఏ.ఎన్.ఎం.ఎస్,సి. హెచ్.ఓ.ఎస్ మరియు ఇతర ఆరోగ్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## సి.సి రోడ్డుకు ఇరు ప్రక్కన (సైడ్)తక్షణమే గ్రావెల్ వేయాలి...!!

సి.పి.ఐ (ఎం.ఎల్)లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి.వెంకటేశ్వర్లు డిమాండ్...!!



**నందికొట్కూరు ఏప్రిల్ 25 (అఖండ భూమి న్యూస్):** పగిద్యాల మండలంలోని అంబేద్కర్ సర్కిల్ నుండి లక్ష్మాపురం రోడ్డులో వేసిన సీ.సీ రోడ్డు ప్రక్కల గ్రావెల్ తక్షణమే ఏర్పాటు చేయాలి అని సి.పి.ఐ (ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శనివారం నాడు మండల కేంద్రమైన పగిద్యాల గ్రామ పంచాయతీలో ఎన్.ఆర్.జి.ఎస్ నిధుల క్రింద సీ.సీ రోడ్లను పరిశీలించడం జరిగింది అన్నారు. అనంతరం సి.పి.ఐ(ఎం.ఎల్)లిబ రేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంబేద్కర్ సర్కిల్ నుండి లక్ష్మాపురం రోడ్డులో దాదాపు 500 మీటర్ల సీ.సీ రోడ్డు నిర్మించాలని వీటితో పాటు గ్రామంలో అక్కడక్కడ సి.సి రోడ్లు వేశారని అయితే సీ.సీ రోడ్డు నిర్మాణం పూర్తి అయిన సైడు వాల్సుకు గ్రావెల్ లేకపోవడంతో వాసన దారులు,ఎద్దుల బండ్లు ఎదురుగా రావడంతో కిందపడి ప్రమాదాలు జరుగుతున్నాయని వారన్నారు. తక్షణమే ఎం.పీ.డీ.వో చొరవ తీసుకొని సైడ్ గ్రావెల్ ఏర్పాటు చేసి రోడ్డుకు ఇరువైపులా మరమ్మత్తులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజలకు ప్రమాదాల ముప్పు వాటిల్లుతుంది అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్వాములు,గ్రామస్తులు బి.నాయుడు,జమ్ములయ్య,ప్రసాద్,సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నాతవరంలో ప్రపంచ మలేరియా దినోత్సవం

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నాతవరం




**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఏప్రిల్ 25 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతూరు మండల కేంద్రంలో గల ప్రాథమిక కేంద్రంలో శనివారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ర్యాలీ మరియు మానవహారం నిర్వహించి మలేరియా గురించి అవగాహన కల్పించి మలేరియా దోమ కుట్టడం వల్ల వచ్చే నష్టాలు మరియు ముందు జాగ్రత్తగా దోమలు కుట్టకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి నినాదాలు చేస్తూ గ్రామంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసన్న కుమార్ ఆరోగ్య సిబ్బంది కె రమణ పి బైరాగి ఏఎన్ఎం లో హెచ్.వీలు ఆరోగ్య సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# చంద్రబాబు ఆలోచనలే.. రాష్ట్ర పెట్టుబడుల ఆకర్షణ మంత్రాలు : ప్రత్తిపాటి

బిజినెస్ రిఫార్మర్ పురస్కారం..ముఖ్యమంత్రులకు లభించడం చాలా అరుదు.

స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ తో చంద్రబాబు గ్లోబల్ ఇన్వెస్టర్స్ నమ్మకం, విశ్వాసాలు చూరగొన్నారు.

నేడు చంద్రబాబు తీసుకునేది కేవలం అవార్డు మాత్రమే కాదు.. రాష్ట్ర ప్రజలు తనపై ఉంచిన అచంచలమైన నమ్మకానికి అసలైన గుర్తింపు.

నిరుద్యోగ రహిత ఏపీ కోసం అవిశ్రాంతంగా శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ లకు రాష్ట్ర యువత తరుపున ప్రత్యేక అభినందనలు

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) లో శాసనసభ్యులు ప్రత్తిపాటి










**చిలకలూరిపేట ఏప్రిల్ 25 (అఖండ భూమి న్యూస్):** పెట్టుబడుల ఆకర్షణలో ఏపీ దేశంలోనే మేటిగా నిలవడానికి కారణం ముఖ్యమంత్రి చంద్రబాబు విభిన్న ఆలోచనా విధానమేనని, ఆయన వినూత్న పనితీరుకు గుర్తింపుగానే బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ పురస్కారం లభించిందని, ఇలాంటి పురస్కారాలు రాజకీయ నాయకులకు లభించడం చాలా అరుదని శాసనసభ్యులు, టీడీపీ జోనల్ కో ఆర్డినేటర్ ప్రత్తిపాటి పుల్లారావు అభిప్రాయపడ్డారు. ప్రజాసమస్యల పరిష్కారంలో భాగంగా శనివారం ఆయన చిలకలూరిపేటలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) నిర్వహించి, ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రైవేట్ బ్యాంక్ సిబ్బంది అధిక వడ్డీలు వసూలు చేస్తున్నారని యడ్లపాడు మండలం ఉప్పరపాలెం గ్రామస్తులు ప్రత్తిపాటికి ఫిర్యాదు చేశారు. సమస్యపై స్పందించిన ప్రత్తిపాటి.. బ్యాంకు సిబ్బందితో మాట్లాడి ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తానని చెప్పారు. తాగునీటి సమస్యలపై వచ్చే అర్జీలను అధికారులు గంటల వ్యవధిలోనే పరిష్కరించాలని, క్షేత్రస్థాయి పరిశీలనతో ప్రజలకు నీటి ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రత్తిపాటి ఆదేశించారు. వినతులు స్వీకరించిన అనంతరం ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు.

**ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడంలో ముఖ్యమంత్రిది ఎప్పుడూ అగ్రస్థానమే..**

ప్రజల అభిమానం.. వారు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎల్లప్పుడూ దేశనాయకుల్లోనే అగ్రస్థానంలో నిలుస్తారని ప్రత్తిపాటి చెప్పారు. వయసును సైతం లెక్కచేయకుండా నిత్యం పెట్టుబడుల ఆకర్షణ..పరిశ్రమల గ్రౌండింగ్ పైనే ముఖ్యమంత్రి దృష్టి పెట్టారన్నారు. చంద్రబాబు ఆలోచనలే రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే గొప్ప మంత్రాలని ప్రత్తిపాటి అభివర్ణించారు. నేడు ముంబైలో ముఖ్యమంత్రి తీసుకుంటున్న బిజినెస్ రిఫార్మర్ పురస్కారం, రాష్ట్ర ప్రజలు తనపై ఉంచిన అచంచలమైన నమ్మకానికి అసలైన గుర్తింపు అని ప్రత్తిపాటి తెలిపారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ విధానాలతోనే చంద్రబాబు గ్లోబల్ ఇన్వెస్టర్స్ నమ్మకం, విశ్వాసాలు చూరగొన్నారన్నారు.. చంద్రబాబు కృషి ఫలించి.. అతిత్వరలోనే రాష్ట్రం టెక్నాలజీ, గ్రీన్ ఎనర్జీ, క్వాంటమ్, ఏఐ విభాగాల్లో అగ్రగామిగా నిలుస్తుందన్నారు. నిరుద్యోగ రహిత ఏపీ కోసం అవిశ్రాంతంగా శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ లకు ఈ సందర్భంగా ప్రత్తిపాటి, రాష్ట్ర యువత తరుపున ప్రత్యేక అభినందనలు తెలియచేశారు.

**ఉద్యోగాల కల్పన హామీలో ప్రభుత్వం ఇప్పటికే విజయం సాధించింది..**

5 ఏళ్లలో 20 లక్షలు ఉద్యోగాలిస్తామన్న హామీ అమల్లో కూటమి ప్రభుత్వం ఇప్పటికే విజయం సాధించిందని ప్రత్తిపాటి చెప్పారు. కేవలం 15 నెలల్లోనే 5 లక్షల ఉద్యోగాలు (4.71 లక్షల ఉద్యోగాలు) ఇవ్వడం ద్వారా 23శాతం హామీని నిలబెట్టుకుందన్నారు. దానికి తోడు నియోజకవర్గాల వారీగా జాబ్ మేళాలు, ప్రైవేట్ రంగంలో ఉపాధి కల్పనతో ప్రభుత్వం నిరుద్యోగ సమస్య పరిష్కారం దిశగా వేగంగా అడుగులేస్తోందన్నారు.

# మానవత్వమే మతం.. దాహార్తిని తీర్చడమే లక్ష్యం

తెర్నేకల్ ఉద్యోగుల సంఘం ఆదర్శం

ఘనంగా చలివేంద్రం ప్రారంభోత్సవం

నూతన ప్రభుత్వ ఉద్యోగుల చేతుల మీదుగా శ్రీకారం




**దేవనకొండ, ఏప్రిల్ 25 (అఖండ భూమి న్యూస్):** వేసవి కాలం వచ్చిందంటే చాలు భానుడు భగభగమంటూ నిప్పులు చెరుగుతున్నాడు. సామాన్యులు, ప్రయాణికులు మండుతున్న ఎండలకు అల్లాడిపోతున్నారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో ప్రజల గొంతు తడపడమే పరమావధిగా తెర్నేకల్ ఉద్యోగుల సంఘం ఒక గొప్ప సంకల్పంతో ముందుకు వచ్చింది. శనివారం తెర్నేకల్ గ్రామ బస్టాండ్ కూడలిలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని అత్యంత వైభవంగా ప్రారంభించారు.

**స్ఫూర్తిదాయకంగా ప్రారంభోత్సవం:** ఈ కార్యక్రమం కేవలం ఒక చలివేంద్రం ప్రారంభోత్సవంగానే కాకుండా, గ్రామంలోని యువతకు స్ఫూర్తినిచ్చే విధంగా సాగింది. గత ఏడాది గ్రామం నుంచి కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగాలు (ఉపాధ్యాయులు మరియు కానిస్టేబుళ్లు) సాధించిన నూతన ఉద్యోగుల చేతుల మీదుగా ఈ కేంద్రాన్ని ప్రారంభించడం విశేషం. తాము ఎదిగిన గ్రామానికి తిరిగి ఏదో ఒకటి చేయాలనే తపన ఈ నూతన ఉద్యోగుల్లో స్పష్టంగా కనిపించింది.

**నాణ్యతకు పెద్దపీట:** కేవలం నీటిని అందించడమే కాకుండా, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని శుద్ధమైన ఫిల్టర్ వాటర్ ను నిరంతరం అందుబాటులో ఉంచుతామని సంఘ సభ్యులు తెలిపారు. ప్రయాణికులు, కూలీలు మరియు బాటసారులకు ఈ చలివేంద్రం ఒక చల్లని వరప్రసాదంగా నిలవనుంది. వేసవి తీవ్రత తగ్గే వరకు ఈ సేవలు నిరంతరాయంగా కొనసాగుతాయని వారు ప్రకటించారు.

**అభినందనల జల్లు:** తమ గ్రామంలో స్థిరపడిన ఉద్యోగులందరూ ఒక సంఘంగా ఏర్పడి, సొంత నిధులతో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడంపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. "ఉద్యోగ బాధ్యతలతో పాటు సామాజిక బాధ్యతను మరువని తెర్నేకల్ ఉద్యోగుల సంఘం మిగతా వారికి ఆదర్శం" అని స్థానిక పెద్దలు కొనియాడారు. కార్యక్రమంలో పాల్గొన్న ఈ సేవా యజ్ఞంలో తెర్నేకల్ ఉద్యోగ సంఘం అధ్యక్షులు సుధాకర్ బాబు, ప్రధాన కార్యదర్శి వెంకప్ప, ఆర్థిక కార్యదర్శి రాజశేఖర్ గారు ముందుండి నడిపించారు. వారితో పాటు సంఘ సభ్యులు అనిల్ కుమార్, మధుసూదన్, సురేష్, భీమన్న, రామచంద్ర, దినేష్, రంగస్వామి, భానోదయ, మురళి తదితరులు పాల్గొని, పంపిణీ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# ప్రజలకు సేవ చేసుకునే భాగ్యాన్ని కల్పించిన నా పాఠశాలకు, గురువులకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను : ప్రత్తిపాటి

ఉపాధ్యాయుల్ని అగౌరవపరిస్తే నష్టపోయేది విద్యార్థులే

జీకే ఎంకే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వజ్రోత్సవ వేడుకల్లో ప్రత్తిపాటి









**చిలకలూరిపేట ఏప్రిల్ 25 (అఖండ భూమి న్యూస్):** పూనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొనడం.. తన కుటుంబంలో జరిగే శుభకార్యంలో పాల్గొన్నట్టుగా ఉందని, నాడు తమకు విద్యనేర్పిన గురువులు క్రమశిక్షణతో విద్యాబుద్ధులు నేర్పినందునే నేడు తాము ఉన్నత స్థానాల్లో నిలిచామని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శనివారం ఆయన పూనూరు జీకే ఎంకే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వజ్రోత్సవ వేడుకల్లో విశిష్ట అతిథి హోదాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులుతో పాటు.. నాటి పూర్వ విద్యార్థులు -- నేడు వివిధ రంగాల్లోని ప్రముఖులను ఉద్దేశించి ప్రసంగించారు. ఉపాధ్యాయుల్ని అగౌరవపరిస్తే నష్టపోయేది విద్యార్థులే తాను జీకే ఎంకే పాఠశాల విద్యార్థినని చెప్పుకోవడానికి గర్విస్తానని, తనను గెలిపించిన ప్రజలకు నేడు సేవ చేసుకునే భాగ్యం వచ్చిందంటే దానికి కారణం ఈ పాఠశాల, నాకు నాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులేనని, వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని ప్రత్తిపాటి తెలిపారు. ఒక దెబ్బ కొట్టారనో, ఒక మాట అన్నారనో విద్యనేర్పే ఉపాధ్యాయుల్ని అగౌరవపరచడం, తక్కువగా చూడటం మంచి పద్ధతి కాదని, దానివల్ల నష్టపోయేది విద్యార్థులేనని ప్రత్తిపాటి తెలిపారు. నాడు సరైన వసతులు లేక, కిలోమీటర్ల కొద్దీ నడిచి పాఠశాలకు వచ్చేవాళ్లమని, టీచర్ల చేతుల్లో ఎన్నో దెబ్బలు తిన్నాకూడా.. కేవలం బాగా చదవాలనే బలమైన కోరిక మనసులో ఉన్నందునే, నేడు ఉన్నత స్థానాల్లో నిలవగలిగామని ప్రత్తిపాటి తెలిపారు. పాఠశాల వజ్రోత్సవ వేడుకల సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించిన ప్రత్తిపాటి, మంచి ప్రదర్శన కనబరిచిన విద్యార్థుల్ని అభినందించారు. కార్యక్రమంలో భాగంగా అక్కడకు విచ్చేసిన పలు రంగాల ప్రముఖుల్ని(పాఠశాల పూర్వ విద్యార్థులు) పేరుపేరునా పలకరిస్తూ.. ప్రత్తిపాటి వారితో ఉల్లాసంగా గడిపారు. కార్యక్రమంలో చిలకలూరిపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరీముల్లా,చిలకలూరిపేట రూరల్ మండలం అధ్యక్షులు జువాజీ మదన్ మోహన్ , చిలకలూరిపేట మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు ,నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గట్టినేని సాయి మాజీ కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి పలువురు విచ్చేశారు.



# బస్సు నడుపుతుండగానే డ్రైవర్‌కు గుండెపోటు అప్రమత్తతతో తప్పిన విద్యార్థుల ప్రాణాపాయం...!!

**నందికొట్కూరు ఏప్రిల్ 25 (అఖండ భూమి న్యూస్):** నంద్యాలలోని ఆర్జీఎం ఇంజనీరింగ్ కాలేజీకి చెందిన బస్సు డ్రైవర్ మదర్ సాహెబ్ (51) విధి నిర్వహణలో ఉండగానే గుండెపోటుకు గురై మృతి చెందిన విషాద ఘటన శనివారం చోటుచేసుకుంది. నందికొట్కూరు నుండి జలకనూరు వైపు విద్యార్థులను తీసుకెళ్తున్న సమయంలో ఈ సంఘటన జరిగింది. డ్రైవింగ్ చేస్తుండగానే అకస్మాత్తుగా గుండెపోటుకు గురైన డ్రైవర్ స్టీరింగ్ వద్దే కుప్పకూలి పోవడంతో బస్సు అదుపు తప్పి రోడ్డుపై నుంచి పక్కనే ఉన్న పొలాల్లోకి వెళ్లింది. ఆ సమయంలో బస్సులో సుమారు 20 మందికి పైగా విద్యార్థులు ప్రయాణిస్తున్నారు. పరిస్థితిని గమనించిన విద్యార్థి షఫీవుల్లా,లెక్చరర్ అన్వర్ భాష వెంటనే స్పందించి బ్రేక్ వేయడంతో బస్సు సురక్షితంగా ఆగిపోయింది. దీంతో పెద్ద ప్రమాదం తప్పింది. వెంటనే డ్రైవర్‌ను సమీప ఆసుపత్రికి తరలించగా,అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. డ్రైవర్ ఆకస్మిక మృతితో కాలేజీ యాజమాన్యం,సిబ్బంది,విద్యార్థులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని కాలేజీ యాజమాన్యం హామీ ఇచ్చింది. సంఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. డ్రైవర్లకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలనే డిమాండ్ స్థానికుల నుంచి వ్యక్తమవుతోంది

# 140 వ మే డే కార్మికుల దినోత్సవం జయప్రదం చేయండి....!!

సి.పి.ఐ (ఎం.ఎల్)లిబరేషన్ పార్టీ పిలుపు...!!

సమావేశానికి ముఖ్య అతిథిగా సామాజిక కార్యకర్త,పారిశ్రామికవేత గుజ్జుల.గౌరీశ్వర నాయుడు....!!

అమెరికా -చికాగో నగరంలో భారీ ఎత్తున ఎగిసిన ఉద్యమం...!!

పని సమయం18 గంటల నుండి 8 గంటల వరకు పని విధానం అమలు చేయాలి...!!

ఉద్యమకారులపై నిర్దాక్షిణ్యంగా కాల్పులు జరిగిన సంఘటన...!!

అసువులు బారిన అనేక ఉద్యమ కార్మికులు ప్రాణాలు...!!

ఆ ఉద్యమ కారుల త్యాగ ఫలితమే నేటి వరకు12 గంటల నుండి 8 గంటల పని విధానం...!!

నేటి కేంద్ర ప్రభుత్వం తుంగలో తొక్కిన నాలుగు లేబర్ కోర్సు బిల్స్....!!

కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలి...!!

కార్మికులకు కనీస వేతనం రూ 36000 ఇవ్వాలి...!!

రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి...!!



**నందికొట్కూరు ఏప్రిల్ 25 (అఖండ భూమి న్యూస్):** 140 వ కార్మికుల దినోత్సవం మే డే జయప్రదం చేయాలని సి.పి.ఐ(ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నందికొట్కూరు పట్టణంలోని కామ్రేడ్ వినోద్ మిశ్రా కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సామాజిక కార్యకర్త గుజ్జుల.గౌరీశ్వర్ నాయుడుని ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమానికి పిక్కిలి.వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ నూట నలభై సంవత్సరాల క్రిందట అమెరికా-చికాగో నగరంలో కార్మికులు పెద్ద ఎత్తున18 గంటలు పని తగ్గించాలని,ఎనిమిది గంటల పని విధాన అమలు చేయాలని నిరసన చేసిన సందర్భంలో అక్కడి ప్రభుత్వం నిర్దాక్షణ్యంగా ఉద్యమకారుల పైన కాల్పులు జరపడంతో అనేకమంది అశువులు భాషారని ఆ ఎర్రటి రక్తపు మడుగులలో ఉన్నటువంటి ఒక కార్మికుడు తన ఒంటిపైన ఉన్న చొక్కాను రక్తపు మడుగులో అద్ది ఆకాశం వైపు ఎగిరేసి మరణించడం జరిగింది అన్నారు.ఆరోజు చేసినటువంటి త్యాగాల ఫలితమే నేటి వరకు12 గంటల నుండి 8 గంటల వరకు పని విధానం అమలైందని అయితే నేటి ప్రభుత్వాలు వాటిని తుంగలో తొక్కి నాలుగు లేబర్ కార్డులు తీసుకువచ్చి 12 గంటలు పని విధానం అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు.అదేవిధంగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయకపోవడంతో అనేక మంది కార్మికులు నష్టపోవడం జరుగుతుందన్నారు.మున్సిపల్ వర్కర్స్,అంగన్వాడి,ఆశ, మధ్యాహ్నం భోజనం,భవన,కార్మికులు,ఆటో, రంగం తదితర ప్రభుత్వ రంగాలలో పనిచేసే కార్మికులందరూ తక్కువ వేతనంతో జీవనం సాగిస్తున్న అన్నారు.అందువలన ప్రభుత్వ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.కనీస వేతనం 36 వేల రూపాయలు ఇవ్వాలని,నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని,రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని కార్మికులు సాధించుకున్న 8 గంటలను పని అమలు చేయాలని, మే ఒకటి తేది జరిగే కార్మిక గర్జనలో ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సి.పి.ఐ(ఎం.ఎల్) లెబరేషన్ పార్టీ జిల్లా నాయకులు ఎస్.బి.బి,బి.శాంతి భాయ్,టి.నరసింహులు,వేల్పుల.ఏసన్న, మేకల. చంద్రశేఖర్,వి.శ్రీరాములు,లింగాల.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి వాటిని సంరక్షణ చేసుకోవాలి.ఎమ్మెల్యే కేఈ. శ్యాం కుమార్





**పత్తికొండ ఏప్రిల్ 25 అఖండ భూమి న్యూస్ :** పచ్చదనం ద్వారానే పర్యావ రణ పరిరక్షణ సాధ్యమని,అందుకే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంర క్షించాలని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ. శ్యా మ్ కుమార్ పిలుపునిచ్చారు.పత్తికొండ పట్టణంలోని కర్నూల్ రోడ్ సుస్వాగతం బోర్డు వద్ద రహదారి ఇరువైపులా మొ క్కలు నాటి పచ్చదనానికి శ్రీకారం చుట్టా రు.అనంతరం పట్టణంలో పలు సీసీ ర హదారులను ఎమ్మెల్యే కేఈ.శ్యాం కు మార్ ప్రారంభించారు.కర్నూల్ రోడ్ సు స్వాగతం బోర్డు పక్కన రూ.65 లక్షలు, రాందాస్ నగర్‌లో రూ.70 లక్షలు,కటికే వీధి నుండి బ్యాంకు వరకు రూ.43 లక్ష లు,ఆంజనేయ నగర్‌లో పీర్ల స్వామి గు డి పక్కన రూ.16 లక్షలు,ప్రభుత్వ ఆసు పత్రి వద్ద రూ.12 లక్షలతో నిర్మించిన ర హదారులను ప్రారంభించారు.మొత్తం రూ.2 కోట్లు 6 లక్షలు రూపాయలు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కు మార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నా రా చంద్రబాబు నాయుడు.ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ--బీజేపీ--జనసేన కూ టమి ప్రభుత్వం గ్రామీణ మౌలిక వసతు ల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇ స్తోందన్నారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో అభివృద్ధి పను లు వేగంగా కొనసాగుతున్నాయని పే ర్కొన్నారు.గత వైసీపీ పాలనలో రహదా రులు అధ్వానంగా మారగా, కూటమి ప్ర భుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కోట్లాది రూపాయలతో సీసీ రహదారుల నిర్మాణాన్ని చేపట్టామని తెలిపారు.పత్తి కొండ నియోజకవర్గంలోని ప్రతి గ్రామం లో 100% సీసీ రహదారులు నిర్మించడ మే లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సాంబశివరెడ్డి, ప్రమో ద్ కుమార్ రెడ్డి,వెంకటపతి,బత్తిన లోక నాథ్. డాక్టర్ కల్పన గ్రామపంచాయతీ ఈవో నరసింహులు,హోటల్ శీను,దస్త గిరిరెడ్డి,కడవల సుధాకర్ .స్థానిక నాయ కులు,అధికారులు,కార్యకర్తలు పాల్గొ న్నారు.

# అంగన్వాడి కేంద్రాలలో అవకతవకలు

అధికారుల పర్యవేక్షణ చూసి చూడన ట్లు.బిజెపి.

**పత్తికొండ ఏప్రిల్ 25 అఖండ భూమి న్యూస్ :**పత్తికొండ పట్టణంఐలోని అంగ న్వాడి కేంద్రాలలో తీవ్రమైన అవకతవ కలు జరుగుతున్నా వాటిపై సంబంధిత అధికారుల పర్యవేక్షణ మాత్రం చూసి చూడట్లు వ్యవహరిస్తున్నారని భారతీ య జనతా పార్టీ మండల అధ్యక్షుడు కరణం నరేష్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి అధికార ప్రతినిధి బ్రహ్మయ్య అ ధ్యక్షతన జరిగిన విలేకరుల సమావే శంలో బిజెపి మండల అధ్యక్షుడు కరు ణం నరేష్ మాట్లాడుతూ రెవెన్యూ డివి జన్ కేంద్రంగా ఉన్న పత్తికొండ పట్టణం లోనే అంగన్వాడి కేంద్రాలు సమయానికి తెరుచుకోవడం లేదని,చాలాసార్లు సెం టర్లు మూసివేసి ఉండటం,ఒకవేళ తెరి చినా టీచర్లు లేకపోవడం,కేవలం ఆయా లు మాత్రమే ఉండి సెంటర్లను నడప డం జరుగుతుందని వాపోయారు.కేంద్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల అభివృ ద్ధి కోసం,చిన్నారులకు పౌష్టికాహారం అందించేందుకు కోట్ల రూపాయల నిధు లు వెచ్చిస్తున్నప్పటికీ, స్థానిక స్థాయిలో అవి దుర్వినియోగం అవుతున్నాయని ఆయన ఆరోపించారు.అంగన్వాడి కేం ద్రాలు నిర్దిష్ట సమయపాలన పాటించ డం లేదు,టీచర్లు హాజరు కాకపోవడం, బాధ్యతలను ఆయాలకుఅప్పగించడం, గర్భిణీలు,బాలింతలకు ఇవ్వాల్సిన పౌ ష్టికాహారం సరైన విధంగా పంపిణీ కాక పోవడం,కొన్ని కేంద్రాలు కేవలం సరుకు ల పంపిణీ సమయంలో మాత్రమే తెరు చుకోవడం,పిల్లల హాజరు తక్కువగా ఉండటం,విద్యా కార్యక్రమాలు జరగక పోవడం,పౌష్టికాహార సరఫరాలో నాణ్య త లోపాలు, కొంతమంది లబ్ధిదారులకు సరైన మోతాదులో అందకపోవడం ఈ విషయాలపై ప్రజల నుంచి నిరంతరం ఫి ర్యాదులు మా దృష్టికి వస్తున్నాయని తె లిపారు.సూపర్వైజర్లు,సిడిపిఓలు సరైన పర్యవేక్షణ చేయకపోవడం వల్లనే పరిస్థి తి మరింత దారుణంగా మారిందన్నా రు.అందువల్ల వెంటనే పై అధికారులు స్పందించి అంగన్వాడి కేంద్రాల్లో క్రమ శిక్షణ తీసుకురావాలని,సమయపాలన కచ్చితంగా అమలు చేయించాలని, బా ధ్యతలలో నిర్లక్ష్యం వహిస్తున్న వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని బీజేపీ డిమాండ్ చేస్తోందని అన్నారు. లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆ ధ్వర్యంలో జిల్లా కలెక్టర్.ఐసిడిఎస్ ప్రా జెక్ట్ డైరెక్టర్ అధికారికంగా ఫిర్యాదు అం దజేసి,అవసరమైతే ఆందోళన కార్యక్ర మాలు చేపడతామని కరణం నరేష్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అసెం బ్లీ కో కన్వీనర్ గోవర్ధన్ నాయుడు,స్టేట్ కౌన్సిల్ మెంబర్ పూనా మల్లికార్జున, కి సాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దండి మల్లికార్జున,ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శి మాలేఖర్ వీరేష్ తది తరులు పాల్గొన్నారు.



# ఎస్సీ కార్పొరేషన్ నిధులను వెంటనే మంజూరు చేయాలి

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ రామ కొండ వెంకటేష్ మాదిగ.



**పత్తికొండ ఏప్రిల్ 25 అఖండ భూమి న్యూస్ :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్ర భుత్వం ఎస్సీ కార్పొరేషన్ బడ్జెట్ నిధు లను ప్రభుత్వం వెంటనే మంజూరు చే యాలనిఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ రామకొండ వెంకటేష్ మాదిగ ఎమ్మార్పీ ఎస్ జిల్లా అధ్యక్షులు బురుజుల పులి కొండ మాదిగలు డిమాండ్ చేశారు.పత్తి కొండ పట్టణంలో స్థానిక ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం లో జిల్లా అధ్యక్షులు బురుజుల పులికొం డ మాదిగ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగాఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో క న్వీనర్ రామకొండ వెంకటేశ్వర్లు,మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఉచ్చా రప్ప మాదిగ,బొంతలనరసింహులు,మా దిగలు హాజరై మాట్లాడుతూ ఆంధ్రప్రదే శ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెం టనే ఎస్సీ కార్పొరేషన్ నిధులకు బడ్జెట్ కేటాయించి విడుదల చేస్తామని ఎన్నిక ల మేనిఫెస్టోలో ముఖ్యమంత్రి,ఉపము ఖ్యమంత్రి హామీ ఇచ్చారని గుర్తుచేశారు అయితే ఇప్పటివరకు ఎస్సీకార్పొరేషన్ పైమాట్లాడే పరిస్థితి లేకపోవడం సిగ్గుచే టన్నారు.గత ప్రభుత్వ ముఖ్యమంత్రి జ గన్ మెహన్ రెడ్డి మాదిగలకు మాదిగఉ పకులాలకు తీరని అన్యాయం చేశారని మండిపడ్డారు.ఎమ్మా ర్పీఎస్ ఆధ్వర్యం లో అనేక ఉద్యమాలు చేస్తే ఇప్పుడున్న ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలో కి రాగానే పెండింగ్లో ఉన్న కార్పొరేషన్ ని ధులను మంజూరు చేస్తానని ఎన్నికల ముందు హామీ ఇవ్వడంతో మాదిగ ఉప కులాల ప్రజల్లో ఆనందం కనిపించిందని కానీ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల పూర్తయిన ఇప్పటివరకు ఎలాంటి చర్య తీసుకోకపోవడం చాలా బాధాకరమన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎ స్సీ కార్పొరేషన్ సంబంధించిన నిధుల ను కేటాయించి వెంటనే మంజూరు చేసి దళిత ప్రజలను ఆదుకోవాలని లేనిపక్షం లో రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వ ర్యంలోదశలవారీగా ఉద్యమాలను ఉ ధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చ రించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీ ఎస్ నాయకులు చందోలి ముత్యాలప్ర సాద్ మాదిగ రామాంజనేయులు మాది గ సుధాకర్ మాదిగ తదితరులు పాల్గొ న్నారు

# ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రా మికవేత్తను తయారు చేయడం లక్ష్యంగా పనిచేయాలి



**యర్రగొండపాలెం ఏప్రిల్ 25 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణం గా ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామిక వేత్తను తయారు చేయడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత అధికారులకు సూచించారు. శనివారం మార్కాపురం కలెక్టరేట్లో డి.ఐ.ఇ.పీ. సి పై అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సింగిల్ విండో డెస్క్ పోర్టల్ ద్వారా అనుమతుల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి సమయం వరకు వేచి ఉండ కుండా త్వరితగతిన అన్ని అనుమతులు మంజూరు చేయాలని ఆదేశించారు. పి.ఎం ఇ.జి.పి పథకం ద్వారా పరిశ్రమలు నెలకొల్పడానికి దరఖాస్తు చేసిన వ్యక్తులకు వాటిని త్వరితగతిన పంపించాలన్నారు. మార్కాపురం జిల్లాలో రిలయన్స్ పరిశ్రమల వారు ఏర్పాటు చేస్తున్న సిబిజి ప్రాజెక్టులు, అతిరద్ గ్రూప్ హోల్డింగ్స్, ఏపీ ఎన్జీఇఎల్, హరిత అమృత్ ఏర్పాటు చేసిన సోలార్ పవర్ పురోగతి, ఎం ఓ యు లు చేసుకున్న పరిశ్ర మల పురోగతిపై అధికారులతో చర్చించారు. జిల్లాలో పరిశ్రమలకు చెందిన వివిధ రాయితీలకు సంబంధించి 8 క్లయిమ్ లకు రూ. 4.34 కోట్ల ను మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల అధికారి బి. శ్రీనివాస రావు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ మదన్ మోహన్, నాబార్డ్ డీడీఎం రవికుమార్, మున్సిపల్ కమిషనర్ నారాయణరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఎస్టీ కమిషన్ చైర్మన్ ను కలిసిన, విజయ్ సోషల్ సర్వీస్ ట్రస్ట్ చైర్మన్ ఎస్. విజయకుమార్



**యర్రగొండపాలెం ఏప్రిల్ 25 (అఖండ భూమి న్యూస్):** విజయ్ సోషల్ సర్వీస్ ట్రస్ట్ చైర్మన్ సంద్రపాటి విజయకుమార్ నేతృత్వంలో ప్రతినిధి బృందం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశశీ యర్రగొండపాలెం పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లాలో జరిగింది. ఈ సందర్భంగా గిరిజనుల సమస్యలు, ముఖ్యంగా భూహక్కులు, విద్య, ఆరోగ్యం మరియు ఉపాధి అవకాశాలపై చర్చించారు. గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేయాలని, ప్రభుత్వ పథకాలు అర్హులకు సమర్థంగా అందేలా చర్యలు తీసుకోవాలని ట్రస్ట్ చైర్మన్ సంద్రపాటి విజయకుమార్ విజ్ఞప్తి చేశారు. ఎస్టీ కమిషన్ చైర్మన్ సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మరియు స్థానిక ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆస్తి పన్ను చెల్లింపుదారులకు తీపి కబురు...!

సెలవు రోజుల్లోనూ ప్రత్యేక కౌంటర్లు

మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరి బాబు



**చిలకలూరిపేట ఏప్రిల్ 25 (అఖండ భూమి న్యూస్):** పట్టణ ప్రజల సౌకర్యార్థం ఆస్తి పన్ను చెల్లింపు గడువును పురస్కరించుకుని మున్సిపల్ కార్యాలయం కీలక నిర్ణయం తీసుకుంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పాత బకాయిలపై 50% వడ్డీ మినహాయింపును ఈ నెల 30 వరకు పొడిగించారు. అలాగే, 2026-27 సంవత్సరానికి పన్నును ఒకేసారి చెల్లించే వారికి 5% రాయితీ కల్పిస్తున్నారు.ఆదివారం (ఏప్రిల్ 26) మరియు ఇతర సెలవు దినాల్లో కూడా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు కమిషనర్ పి శ్రీహరి బాబు తెలిపారు. పన్నులు సకాలంలో చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.

## మలేరియా రహిత సమాజ స్థాపనకు కృషి చేద్దాం.వైద్యాధికారులు సాయికిశోర్, సుదీప్తి, లక్ష్మీస్నేహ వెల్లడి




**ఆలమూరు,ఏప్రియల్ 25(అఖండ భూమి న్యూస్):**మండలంలోని చొప్పెల్ల, పెదపళ్లలోనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో శనివారం ప్రపంచ మలేరియా దినోత్సవం ఘనంగా జరిగింది. జిల్లా వైద్యారోగ్యశాఖ పిలుపు మేరకు కొత్తపేట ఎడిషనల్ డిఎంహెచ్ఓ ఎం.సుమలత ఆదేశాలతో ఆయా పీహెచ్‌సీ వైద్యాధికారులు ఎన్.లక్ష్మీస్నేహ, డి,సాయికిషోర్, ఎం.సుదీప్తి ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది మలేరియా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యారోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు భారీ ర్యాలీలు నిర్వహించి మలేరియా నిర్మూలనకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ రూపొందించిన 'ఇప్పుడే మనం సాధించగలం--ఇప్పుడు మనం తప్పక సాధించాలి' అనే థీమ్‌తో నినాదాలు చేశారు. అలాగే ఆయా గ్రామాల గ్రామ సచివాలయ పరిధిలో ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు ఏర్పాటు చేసిన సమావేశాల్లో మలేరియా వ్యాధి పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను ఆరోగ్య సిబ్బంది ప్రజలకు వివరించారు. జ్వరాలు బారిన పడితే సత్వరమే సమీప వైద్యాధికారులను సంప్రదించి రక్త పరీక్షలు చేయించుకోవడం ద్వారా త్వరితగతిన వ్యాధిని నిర్ధారించవచ్చునని వైద్యాధికారులు పేర్కొన్నారు. సీహెచ్ఓ ఎంఎస్ఎన్ రెడ్డి, ఎంపీహెచ్ఈఓ కె.జ్యోతికుమార్, హెల్త్ ఎడ్యుకేటర్ బి.సూర్యనారాయణ, సూపర్‌వైజర్లు పి.శివప్రసాద్, ఎం.శ్రీనివాసరావు, ఆర్.బాలామణి, ఫార్మాసిస్టు డి.సుగుణలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మేడేను జయప్రదం చేయండి

సిఐటియు మండల కార్యదర్శి ఎం. రవిచంద్ర.



**పత్తికొండ ఏప్రిల్ 25 అఖండ భూమి న్యూస్ :**మేడే ను జయప్రదం చేయాల ని పత్తికొండ పట్టణంలోని మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం నందు కార్మి కుల దినోత్సవం మేడే కు గ్రామపంచా యతీ కార్మికులకు సెలవు ఇవ్వాలని డి ప్యూటీ ఎంపీడీవో గ్రామపంచాయతీ ఈ వో నరసింహులుకు శనివారం సిఐటి యు మండల కార్యదర్శి ఎం.రవిచంద్ర, ఆధ్వర్యంలో వినతి పత్రం అందించా రు. ఈ సందర్భంగా సిఐటియు మండ ల కార్యదర్శి ఎం.రవిచంద్ర, మాట్లాడు తూ కార్మిక వారోత్సవాలను విజయవం తం చేయాలని గ్రామపంచాయతీ కార్మి కులు పెద్ద సంఖ్యలో మేడే జరిగే సభలో పాల్గొని మేడే పండుగను జరుపుకో వా లన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చి న నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా మేడే కార్మిక దినోత్సవాన్ని జరుపుకోవా లని ఎనిమిది గంటల పని విధానాన్ని వ్యతిరేకిస్తూ నరేంద్ర మోడీ కార్మికుల ప ట్ల అవలంబిస్తున్న విధానాలను ఎండగ ట్టాలని కార్మికుల జోలికి వస్తే ఏ ప్రభు త్వం మనుగడ సాగించలేదని మేడే రో జున కార్మిక వ్యతిరేక ప్రభుత్వాలకు హె చ్చరిక జారీ చేసేలా మేడే ను పురస్క రించుకోవాలని అన్నారు.అనంతరం ప త్తికొండ మేజర్ గ్రామపంచాయతీ ఈవో డిప్యూటీ ఎంపీడీవో నరసింహులుకు వి నతిపత్రం అందించారు.ఈ కార్యక్రమం లో సిఐటియు గ్రామపంచాయతీ వర్క ర్స్ యూనియన్ నరసన్న,సతీష్,మరి స్వామి,శీను,గ్రామపంచాయతీ కార్మికు లు పాల్గొన్నారు.

# ఈనెల 29న పిన్నెల్లి గ్రామంలో అంకమ్మ తల్లి నూతన దేవాలయం ప్రతిష్ట



**మాచవరం ఏప్రిల్ 25 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలం పిన్నెల్లి గ్రామంలో ఈనెల 29వ తేదీన అంకమ్మ తల్లి నూతన దేవాలయం ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు దేవస్థాన కమిటీ శనివారం తెలిపారు. 27వ తేదీ సోమవారం నుండి ఆలయ ప్రాంగణంలో యాగశాల ఏర్పాటు చేసి ప్రత్యేక హోమాలు కలిసి స్థాపన కలిస పూజా కార్యక్రమాలు దంపతుల సమేతంగా నిర్వహిస్తారు అన్నారు.సుమారు కోటి రూపాయలతో ఈ నూతన దేవాలయాన్ని నిర్మాణం చేపట్టారు అలాగే అంకమ్మ తల్లి దేవాలయం తో పాటు పోతురాజు స్వామి దేవాలయాన్ని కూడా ఏర్పాటు చేశారు. గ్రామస్తులందరూ మరియు దాతల సహకారంతో ఈ దేవాలయం నిర్మాణం చేపట్టామని నిర్వాహకులు తెలిపారు. ఇప్పటికే దేవాలయానికి పూర్తిస్థాయిలో రంగులతో పాటు వివిధ రకాల ప్రత్యేక అలంకరణలు నిర్వహిస్తున్నారు. అలాగే ప్రతిష్ట మహోత్సవ సందర్భంగా వేలాది మంది భక్తులకు దేవస్థాన ప్రాంగణంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. 29వ తేదీన దేవస్థాన ప్రతిష్ట మహోత్సవం మరియు అంకమ్మ తల్లి అమ్మవారి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం వేద పండితులు మంత్రాధ్యారణ నడుమ నిర్వహించనున్నారు.

## ప్రజాసేవకుడికి జనసేన నాయకులు ఘన సన్మానం

లింగంపేట మాజీ సర్పంచ్ మాణిక్యం సేవలకు గుర్తింపు



**గొలుగొండ ఏప్రిల్ 25 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలం లింగంపేట పంచాయతీలో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా ఆత్మీయ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన సీనియర్ నాయకులు అప్పన్న ఎన్ఎస్జీ దొరబాబు ఆధ్వర్యంలో 1995 సంవత్సరం నుంచి రెండు పర్యాయాలు సర్పంచ్‌గా పనిచేసి గ్రామాభివృద్ధికి, ప్రజాసేవకు నిస్వార్థంగా కృషి చేసిన మాజీ సర్పంచ్ శీరంరెడ్డి మాణిక్యంను కలిసి ఆయన ఆరోగ్యాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడిన దొరబాబు, ప్రజల కోసం జీవితాన్ని అంకితం చేసి సేవలందించిన నేతలను సమాజం ఎల్లప్పుడూ గౌరవించుకోవాలని తెలిపారు. గ్రామాభివృద్ధిలో మాణిక్యం చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. అనంతరం శీరంరెడ్డి మాణిక్యంను ఘనంగా శాలువాతో సన్మానించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో నర్సీపట్నం టౌన్ జనసేన అధ్యక్షుడు అద్దేపల్లి గణేష్, గొలుగొండ మండల జనసేన ఉపాధ్యక్షులు లంక సత్యనారాయణ, పాత కృష్ణదేవిపేట ఉపసర్పంచ్ దుంపలపూడి సహాదేవుడు, అనపర్తి నానాజీ, పోతల గణేష్, పాతాళ శివ, ఈర్ని చిన్ని, చెల్లూరి గుణశేఖర్, గణాసుల చిన్నీ, శేనాపతి శంకర్, కోణా నారాయణ, ఎలిశెట్టి జగన్, శేగు మణికుమార్, పాసింబెల్లి శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు.

అఖండ భూమి

ఆదివారం 26-04-2026

## అనుమతి లేకుండా డీ జేలకు నో తుగ్గలి ఎస్సై నరేష్ హెచ్చరిక




**తుగ్గలి ఏప్రిల్ 25 (అఖండ భూమి న్యూస్):** తుగ్గలి పోలీస్ స్టేషన్ పరిధిలో వివాహాలు, శుభకార్యాలు లేదా ఇతర వేడుకల సందర్భాల్లో అనుమతి లేకుండా డీజే సౌండ్ సిస్టమ్స్ వినియోగించరాదని తుగ్గలి ఎస్సై నరేష్ స్పష్టం చేశారు. గ్రామాల ప్రజలకు ఈ విషయంపై అవగాహన కల్పిస్తూ ఆయన హెచ్చరిక జారీ చేశారు. ప్రజా శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని, అధిక శబ్ద కాలుష్యాన్ని నియంత్రించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. డీజే సౌండ్ వల్ల వృద్ధులు, విద్యార్థులు, చిన్నపిల్లలు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉండటంతో పాటు, రాత్రి సమయాల్లో ప్రజల విశ్రాంతి భంగం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. నిబంధనలను అతిక్రమించి ఎవరైనా అనుమతి లేకుండా డీజేలు ఏర్పాటు చేసినట్లయితే, సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై నరేష్ హెచ్చరించారు. అవసరమైతే ముందుగా పోలీస్ శాఖ అనుమతి తీసుకుని మాత్రమే కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గ్రామాల్లో శాంతి, భద్రతలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

## పిన్నెల్లి లో వీరభద్రుని వార్షిక మహోత్సవ వేడుకలు



**మాచవరం ఏప్రిల్ 25 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలం పిన్నెల్లి గ్రామంలో వీరభద్రుని దేవాలయంలో శనివారం వార్షిక మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గర్భాలయంలోని వీరభద్ర స్వామికి ప్రత్యేక అలంకరణ నిర్వహించి భక్తుల దర్శనార్థం ఉంచారు ఆలయ ప్రాంగణంలో వీరభద్రుని కళ్యాణ మహోత్సవ వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా దంపతుల సమేతంగా పిట్టల మీద కూర్చొని స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం దాతల సహాయంతో భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

## ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్‌ను కలిసిన టిడిపి నేత రాజేంద్ర గౌడ్



**తుగ్గలి ఏప్రిల్ 25 (అఖండ భూమి న్యూస్):** ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్‌ను శనివారం టిడిపి నేత చెన్నంపల్లి రాజేంద్ర గౌడ్, మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలో అభివృద్ధి, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై వారు చర్చించారు. చెన్నంపల్లి గ్రామంలో ఉండే పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా రోడ్లు, తాగునీటి సదుపాయాలు, విద్యుత్ సమస్యలపై వివరించారు.ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ స్పందిస్తూ ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో స్థానిక టిడిపి నాయకులు దివాకర్ చౌదరి ,రామాంజనేయులు గౌడు, అక్బర్ ,ఉరుకుంద గౌడు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాచవరం పిన్నెల్లి లో వాసవి అమ్మవారి జయంతి వేడుకలు



**మాచవరం ఏప్రిల్ 25 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలంలోని మాచవరం పిన్నెల్లి గ్రామాల్లోని ఆర్యవైశ్య కళ్యాణ మండపం మరియు వాసవి అమ్మవారి దేవస్థానంలో వాసవి అమ్మవారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ శనివారం తెలిపారు ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా ఉదయం 9 గంటలకు కుంకుమ పూజా కార్యక్రమం అనంతరం ఆర్యవైశ్యము మహిళా సంఘాలచే విష్ణు సహస్రనామం గీతా పారాయణం మరియు లలితా పారాయణం నిర్వహిస్తారన్నారు అనంతరం భక్తులకు దేవస్థానం తీర్థప్రసాదాలు అందజేస్తామన్నారు ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని దేవస్థాన కమిటీ కోరారు అలాగే పిన్నెల్లి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో కూడా వాసవి అమ్మవారికి పూజా కార్యక్రమాలతో పాటు మహిళలకు పెద్ద శెట్టి ఆధ్వర్యంలో పండు తాంబూలాలు కూడా పంపిణీ చేస్తామన్నారు

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే మలేరియా మహమ్మారిని అరికట్టవచ్చు

యర్రగొండపాలెం సబ్ యూనిట్ ఆఫీసర్ చేదూరి రవి కుమార్



**యర్రగొండపాలెం ఏప్రిల్ 25 (అఖండ భూమి న్యూస్):** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని మలేరియా వ్యాధిని అరికట్టాలని యర్రగొండపాలెం సబ్ యూనిట్ ఆఫీసర్ చేదూరి రవి కుమార్ పిలుపు నిచ్చారు. శనివారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా సబ్ యూనిట్ ఆఫీసర్ చేదూరి రవి కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శాఖ సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ మలేరియావ్యాధి అరి కట్టడానికి 2008 సంవత్సరం నుండి ప్రపంచ మలేరియా దినముగా ప్రభుత్వం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నామని చెప్పారు.మలేరియా వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ఈ సంవత్సరం మలేరియా అంతం మనపంతం అనే నినాదంతో ప్రజల్లో అవగాహన కల్పించడానికి ర్యాలీలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. మలేరియా వ్యాధిచాలా ప్రాణాం తకమైన వ్యాధని వ్యాధిబారిన పడ కుండా దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అని ఆమె చెప్పారు. గ్రామాల్లో మరిము పట్టణ ప్రాంతాల్లో నీరు నిల్వలులేకుండా పరిసరాలను పరిశుభ్ర తగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్,డీజిల్ లేకపోవడంతో మూతపడ్డ పెట్రోల్ బంకు




**యర్రగొండపాలెం ఏప్రిల్ 25 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండలంలో ఇంధన కొరత తీవ్ర సమస్యగా మారింది. యర్రగొండపాలెంలోని పలు పెట్రోల్ బంకులో డీజిల్, పెట్రోల్ నిల్వలు పూర్తిగా ఖాళీ కావడంతో బంకును తాత్కాలికంగా మూసివేశారు.దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఉదయం నుంచే ఇంధనం కోసం బంకుకు వచ్చిన ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలు తిరిగి వెనుదిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా అత్యవసర పనుల కోసం బయలుదేరిన వారు ఇంధనం దొరకక ఇబ్బందులకు గురయ్యారు. కొంతమంది వాహనదారులు సమీప గ్రామాల నుంచి పట్టణాలకు వెళ్లి ఇంధనం తీసుకురావాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇంధన సరఫరాలో అంతరాయం కలగడంతో ఈ పరిస్థితి ఏర్పడినట్లు బంకు నిర్వాహకులు తెలిపారు. సరఫరా త్వరలోనే పునరుద్ధరించబడుతుందని,ఒకటి రెండు రోజుల్లో సమస్య పరిష్కారం అవుతుందని చెప్పారు. ఇంధనం అందుబాటులో లేకపోవడంతో రవాణా సేవలపై కూడా ప్రభావం పడింది. ఆటో, ట్రాక్టర్ డ్రైవర్లు తమ సేవలను తాత్కాలికంగా నిలిపివేయాల్సి వచ్చింది. విద్యార్థులు, ఉద్యోగులు తమ గమ్యస్థానాలకు చేరుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి ఇంధన సరఫరాను సక్రమంగా నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ సమస్య త్వరగా పరిష్కరించకపోతే రవాణా వ్యవస్థ పూర్తిగా స్థంభించే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## రాజేంద్రపాలెం లో ఘనంగా ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీ



**కొయ్యూరు, అల్లూరి జిల్లా ఏప్రిల్ 25 (అఖండ భూమి న్యూస్):** ప్రజా ఆరోగ్యానికి ముప్పుగా మారుతున్న మలేరియా పై అప్రమత్తత పెంచటం, నిర్మూలన లక్ష్యాన్ని సాధించటమే ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశ్యం అని ఇందుకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైద్యాధికారి జగదీష్ నాయక్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ప్రశాంత్ కుమార్ లు అన్నారు. కొయ్యూరు మండలం రాజేంద్రపాలెం లో శనివారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా స్థానిక వైద్యాధికారి జగదీష్ నాయక్, సి హెచ్ ఓ ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది దోమల నివారణ కోసం ప్రత్యేక ర్యాలీ నిర్వహించారు. రాజేంద్రపాలెం ప్రధాన రహదారి లో, ఎంపీడీవో కార్యాలయం పరిధిలో వైద్య సిబ్బంది మలేరియా దినోత్సవం సందర్భంగా నినాదాలు చేశారు. అనంతరం వైద్యాధికారి జగదీష్ నాయక్ మాట్లాడుతూ మలేరియా పెరుగుదలకు ప్రధాన కారణం అయ్యే వర్షాలు, వీధి కాలువల నిల్వలు, చెత్త పేరుకుపోవటం వల్ల అనిపిలిస్ దోమలు వేగంగా విస్తరించి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఇందుకోసం ఇంటి చుట్టూ నీరు నిల్వలేక ఉండేటట్టు చేసుకుని, ప్రతి రోజూ పరిసరాల పరిశుభ్రత పాటించడానికి కృషి చేయాలని వైద్యాధికారి జగదీష్ నాయక్ అన్నారు.ఈ దోమల కుట్టడం ద్వారానే మలేరియా జ్వరాలు ప్రబలెందుకు అవకాశమున్నందున ప్రజలు గ్రామాల్లో ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన చూసించారు. అలాగే యూ. చిడిపాలెం పి హెచ్ సి వద్ద వైద్యాధికారి అధీప్, హేమంత్ చౌదరి ఆధ్వర్యంలో ల్యాబ్ టెక్నీషియన్ ఆనంద్, హెచ్ ఎస్, తదితరులతో ర్యాలీ నిర్వహించారు. గ్రామాల్లో దోమల మందు పిచికారి చేయించాలని, ఇళ్లల్లో ప్రతి ఒక్కరూ ఈ మందును పిచికారి చేసుకోవటం ద్వారా జ్వరాల బారిన పడకుండా జాగ్రత్తలు పడవచ్చునని హేమంత్ చౌదరి అన్నారు. డౌనూరు లో డాక్టర్ వినయ్, సిబ్బంది ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకుని ర్యాలీ జరిపారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ ప్రశాంత్ కుమార్, పి హెచ్ ఎన్ భాగ్యవతి, భూలోక, హెల్త్ అసిటెంట్స్, ఏఎన్ ఎం లు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్యశిబిరాన్ని సద్విని యోగం చేసుకోవాలి.ఎమ్మెల్యే.కేఈ శ్యాం కుమార్



**పత్తికొండ ఏప్రిల్ 25 (అఖండ భూమి న్యూస్):** ఉచిత కంటి వైద్యశాలను ప్ర జలు సద్వినియోగం చేసుకోవాలని ప త్తికొండ ఎమ్మెల్యే కేఈ.శ్యాం కుమార్ తెలిపారు.శనివారం పత్తికొండ పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో పత్తి కొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల పూ ర్వ విద్యార్థులు,యువ స్పందన సొసైటీ ఆధ్వర్యంలో చెన్నై శంకర నేత్రాలయ కంటి వైద్యశాల సహకారంతో ఏర్పాటు చేస్తున్న "ఉచిత కంటి పొర చికిత్స శిబి రం" కరపత్రాలను ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ విడుదల చేశారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.గ్రామీణ ప్రాం త ప్రజల కోసం చెన్నై శంకర నేత్రాలయ కంటి వైద్య శాలను డాక్టర్ కిషోర్ రెడ్డి, చిట్టెం హనుమాన్ ప్రసాద్ ఏర్పాటు చే యడం చాలా సంతోషంగా ఉందన్నారు ఉచిత కంటి శిబిరంలో వైద్య పరీక్షల అ నంతరం అదునాతనమైన పరికరాలతో ఆపరేషన్ చేయడం జరుగుతుందని పే ర్కొన్నారు.పత్తికొండ పట్టణంలోని ప్రభు త్వ జూనియర్ కళాశాల యందు ఈనె ల 30 నుండి వచ్చేనెల 6వ తేదీ వరకు కంటి పరిశీలన,04.05.202 6 నుండి 8వ తేదీ వరకు కంటి శుక్లాం(పొర)ఆప రేషన్ ఉంటుందని,ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం1:00 వరకు ఉచిత వైద్య శిబిరం అందుబాటులో ఉంటుం దని తెలిపారు.కావున గ్రామీణ ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్ర మంలో పత్తికొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థులు అడ్వకేట్ సురేష్ కుమార్, లెక్చరర్ వీరేశప్ప, నా యకులు ప్రమోద్ కుమార్ రెడ్డి, యువ స్పందన సొసైటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు సురేంద్ర, లక్ష్మన్న, సెక్రటరీ నాగరాజు, స భ్యులు జిలాన్, గిరీష్, రమేష్, రంగన్న, తదితరులు పాల్గొన్నారు.

## రాంపల్లి గ్రామంలో ప్రత్యేక శానిటేషన్



**తుగ్గలి ఏప్రిల్ 25 (అఖండ భూమి న్యూస్):** తుగ్గలి మండలంలోని రాంపల్లి గ్రామంలో ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. గ్రామాన్ని పరిశు భ్రంగా ఉంచేందుకు ఈ కార్యక్రమాన్ని టిడిపి తుగ్గలి మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ×ఎ=గా కాల్స్ ద్వారా అందుతున్న సమాచారంపై అవగాహన కల్పించారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా, హరిత రాయబారులు గ్రామానికి వచ్చినప్పుడు మాత్రమే చెత్త బండిలో వేయాలని ప్రజలకు సూచించారు. గ్రామ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, శుభ్రమైన వాతావరణం ఆరోగ్యానికి ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రధాన రహదారుల ఇరు వైపులా పేరుకుపోయిన చెత్త కుప్పలను తొలగించారు. అలాగే డ్రైనేజీ ప్రాంతాలను శుభ్రపరిచి, చెత్త నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టారు. ఈ చర్యలతో గ్రామంలో పరిశుభ్రత మెరుగుపడిందని స్థానికులు పేర్కొన్నారు. "గ్రామం శుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు. ప్రతి ఇంటి వారు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా వ్యాధులను దూరం చేయవచ్చు," అని తిరుపాల్ నాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సిబ్బంది, హరిత రాయబారులు, స్థానిక ప్రజలు మరియు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామ పరిశుభ్రత కోసం ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు.

## మలేరియా నివారణ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ




**తుగ్గలి ఏప్రిల్ 25 (అఖండ భూమి న్యూస్):** తుగ్గలి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం మలేరియా నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ ఆధ్వర్యంలో నిర్వహించగా, ఆరోగ్య సిబ్బంది, ఆశ వర్కర్లు, స్థానికులు పాల్గొన్నారు. ర్యాలీ సందర్భంగా గ్రామంలోని ప్రధాన వీధులలో ప్రచారం చేస్తూ, మలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణ మాట్లాడుతూ, "దోమల ద్వారా మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని, ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించడం అత్యంత అవసరం" అని తెలిపారు. ఇళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, నిల్వ నీరు ఉండకుండా చూడటం, కాలువలను తరచుగా శుభ్రపరచడం, దోమతెరలు ఉపయోగించడం వంటి చర్యలతో వ్యాధులను నివారించవచ్చని సూచించారు. అలాగే, జ్వర లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేదిక్ డాక్టర్ అమర్నాథ్, సూపర్వైజర్ నాగమ్మ, హెల్త్ అసిస్టెంట్ రామాంజనేయులు, ల్యాబ్ టెక్నీషియన్ మౌలాలి, ఫార్మాసిస్ట్ రమేష్, స్టాఫ్ నర్స్ మహేశ్వరి, ఆశ వర్కర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. మలేరియా నివారణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ ర్యాలీ ద్వారా గ్రామ ప్రజల్లో వ్యాధులపై అవగాహన పెరిగిందని అధికారులు తెలిపారు.

## బ్లాక్ మార్కెట్‌లో వినియోగదారులపై భారంగా మారిన పెట్రోల్, డీజిల్ ధరలు



**తుగ్గలి ఏప్రిల్ 25 (అఖండ భూమి న్యూస్):** దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ కొరత నెలకొన్న నేపథ్యంలో తుగ్గలి మండలంలోని పలు గ్రామాలలో కొంతమంది వ్యక్తులు దీనిని అదునుగా మార్చుకుని బ్లాక్ మార్కెట్‌లో ఇష్టారాజ్యంగా ఇంధనాన్ని విక్రయిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారికంగా పెట్రోల్ బంకుల్లో ఇంధనం దొరకకపోయినా, గ్రామాల్లో మాత్రం ఎప్పుడైనా, ఎంతైనా లభించడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఈ పరిస్థితిని ఆసరాగా తీసుకున్న కొందరు వ్యాపారులు సాధారణ ధరలకు మించి భారీగా పెంచి, లీటర్‌కు అధిక మొత్తాలు వసూలు చేస్తూ వినియోగదారులను దోచుకుంటున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో వాహనదారులు కూడా మార్గం లేక ఎక్కువ ధరలకు కొనుగోలు చేయాల్సి వస్తోందని చెబుతున్నారు. గ్రామాల్లో ఎలాంటి నియంత్రణ లేకుండా ఇంధనం విక్రయించడం వల్ల భద్రతా సమస్యలు కూడా తలెత్తే అవకాశం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. నాణ్యతలేని ఇంధనం వల్ల వాహనాలకు నష్టం కలిగే ప్రమాదం ఉందని కూడా వారు పేర్కొంటున్నారు. "పెట్రోల్ బంకుల్లో దొరకకపోయినా గ్రామాల్లో మాత్రం ఎప్పుడైనా దొరుకుతుండటం అనుమానాలకు తావిస్తోంది. అధికారులు వెంటనే స్పందించి బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాలి," అని పలువురు వాహనదారులు కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు దృష్టి సారించి అక్రమంగా అధిక ధరలకు ఇంధనం అమ్ముతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, వినియోగదారులకు న్యాయమైన ధరలకు ఇంధనం అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## బస్సు ప్రమాదంలో వృద్ధుడు మృతి బ్రాహ్మణ కొట్కూర్‌లో విషాదం....!!



**నందికొట్కూరు ఏప్రిల్ 25 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా,నందికొట్కూరు మండలం,బ్రాహ్మణ కొట్కూర్ గ్రామంలో శనివారం ఉదయం జరిగిన బస్సు ప్రమాదంలో ఓ వృద్ధుడు ప్రాణాలు కోల్పోయాడు.శివపురం గ్రామానికి చెందిన సయ్యద్ యూసుఫ్ (63) ఏ.బీ.ఎం చర్చి సమీపంలో బస్సు ఎక్కుతుండగా ఈ ఘటన చోటుచేసుకుంది.ప్రత్యక్ష సాక్షుల వివరాల ప్రకారం,ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్ బస్సును ఒక్కసారిగా వేగంగా ముందుకు నడపడంతో యూసుఫ్ కిందపడిపోయి బస్సు వెనుక టైర్ కింద చిక్కుకున్నాడు.దీంతో అతని ఎడమ కాలు తీవ్రంగా నలిగిపోయింది.తీవ్ర గాయాలతో ఉన్న యూసుఫ్‌ను వెంటనే కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా,వైద్యులు పరీక్షించి మధ్యాహ్నం 12:07 గంటలకు మృతిచెందినట్లు ప్రకటించారు.ఈ ఘటనపై బ్రాహ్మణ కొట్కూర్ ఎస్సై మణికంఠ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

## కొత్తపల్లిలో ప్రకృతి విరూపం చెట్లు కూల్చిన ఈదురు గాలులు, విద్యుత్ సరఫరా నిలిచిపాటు







**గోకవరం, ఏప్రిల్ 25 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం కొత్తపల్లి గ్రామ పరిసరాల్లో గురువారం సాయంత్రం ఆకస్మికంగా వాతావరణం మారి భారీ వర్షం, ఈదురు గాలులు, వనగళ్ల వానతో ప్రకృతి విరూపం సృష్టించింది. ఒక్కసారిగా కురిసిన ఈ భారీ వర్షం, బలమైన గాలుల ప్రభావంతో గ్రామంలో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. ఈదురు గాలుల తీవ్రతకు గ్రామంలోని పలు పెద్ద చెట్లు వేరుతో సహా విరిగి రహదారులపై కూలిపోయాయి. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. చెట్లు విద్యుత్ తీగలపై పడటంతో పలుచోట్ల విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. గ్రామం మొత్తం చీకట్లో మునిగిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వనగళ్ల వాన భారీగా కురవడంతో పంటలకు నష్టం వాటిల్లినట్లు రైతులు వాపోతున్నారు. ముఖ్యంగా పంటలు దెబ్బతినడంతో ఆర్థికంగా నష్టపోయామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గాలుల ధాటికి కొంతమంది ఇళ్ల పైకప్పులు, తాత్కాలిక షెడ్లు కూడా దెబ్బతిన్నట్లు సమాచారం. ఆకస్మికంగా మారిన వాతావరణ పరిస్థితులతో గ్రామంలో కొంతసేపు సాధారణ జీవనం పూర్తిగా స్థంభించింది. ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. పరిస్థితిని వెంటనే పరిశీలించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడంతో పాటు, చెట్లు తొలగించి రహదారులను సవ్యంగా చేయాలని, నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమయ మార్పులు



**యర్రగొండపాలెం,ఆర్ సి ఇంచార్జ్ చందు ఏప్రిల్ 25 (అఖండ భూమి న్యూస్):** మార్కాపురం కలెక్టరేట్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమ (పీజీఆర్ఎస్ ) సమయంలో మార్పులు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత శనివారం నాడు తెలిపారు.ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఈనెల 27వ తేదీన కలెక్టరేట్లో జరగబోవు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఉదయం 8 నుంచి 11 గంటల వరకు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.జిల్లాలోని ప్రజలు మార్పును గమనించాలని,నిర్దేశించిన సమయానికి కార్యక్రమానికి చేరుకొని వారి వారి సమస్యలను అర్జీల రూపంలో అధికారులకు అందజేయాలని సూచించారు.

## మలేరియా నిర్మూలనకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలి. డాక్టర్ ప్రసాద్




**మాచవరం ఏప్రిల్ 25 (అఖండ భూమి న్యూస్):** మలేరియాను నిర్మూలించేందుకు అందరం కలిసికట్టుగా పని చేయాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ ప్రసాద్ అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ దోమ కాటు వల్ల మలేరియా వ్యాప్తి చెందుతుంది కాబట్టి ప్రజలందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలాగే రాత్రి వేళల్లో దోమతెరలు వాడుకోవాలన్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా కొబ్బరి బోండాల్లో పాత టైర్లల్లో నీరు నిలవకుంటే దోమలు వ్యాప్తి చెందుతాయి అన్నారు దోమలు వ్యాప్తి చెందకుండా ఎప్పటికప్పుడు దోమల మందులు ఫాగింగ్ చేయాలన్నారు. అనంతరం మలేరియా నిర్మూలన చేయాలని ప్రతిజ్ఞ నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ విజయ్ కుమారి ,ఎం పి హెచ్ ఓ వీరయ్య ,పీహెచ్ఈఎన్ సరస్వతి ,ఎల్ టి శివమ్మ ,ఫార్మసిస్ట్ బ్రహ్మం, అజయ్ ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.మలేరియా అంతం మా నతోనే సాధ్యం అంటూ నినాదాలు చేశారు

# పోలవరం నిర్వాసితుల ఆవేదనల వెల్లువ పునర్వాస హామీల అమలు ఎక్కడ?







**దేవీపట్నం, ఏప్రిల్ 25 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జాతీయ ఇరిగేషన్ ప్రాజెక్టు కారణంగా నిర్వాసితులైన ప్రజల సమస్యలపై దేవీపట్నం మండలంలోని కొండమొదలు ఆర్‌అండ్‌ఆర్ కాలనీ (పెద్ద భీంపల్లి-3) కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో వివిధ సమస్యలు విస్తృతంగా చర్చకు వచ్చాయి. ఈ సమావేశానికి రంపచోడవరం నుంచి సీనియర్ న్యాయవాది డాక్టర్ పల్లా త్రినాథరావు హాజరై బాధితుల విన్నపాలను స్వీకరించారు. తాళ్లూరు, కొండమొదలు, తెలిపేరు, నడిపూడి, మెట్టగూడెం తదితర ఆర్‌అండ్‌ఆర్ కాలనీలకు చెందిన నిర్వాసితులు తమ సమస్యలను వివరంగా తెలియజేశారు. తమకు హామీ ఇచ్చిన పునర్వాస ప్యాకేజీలు ఇప్పటికీ అందలేదని, కాలనీల నిర్మాణం అనంతరం ప్రభుత్వం వాటిని నిర్లక్ష్యం చేసిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్‌అండ్‌ఆర్ కాలనీల్లో కనీస మౌలిక సదుపాయాలైన తాగునీరు, రహదారులు, విద్యుత్, ఆరోగ్య సేవలు సరైన స్థాయిలో లేవని, భూమికి భూమి నష్టపరిహారం ఇవ్వలేదని పేర్కొన్నారు. పాత గ్రామాల్లో కోల్పోయిన ఇళ్లు, చెట్లకు సరైన మూల్యాంకనం చేయకపోవడంతో పాటు, విలువ నిర్ణయించిన ఇళ్లకు కూడా నష్టపరిహారం మంజూరు కాలేదని ఆరోపించారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు ఇవ్వాల్సిన పునర్వాస ప్యాకేజీలు ఇప్పటికీ అమలు కాలేదని, అవార్డు ప్రక్రియ పూర్తి అయినప్పటికీ పలువురికి చెల్లింపులు జరగలేదని వెల్లడించారు. కటాఫ్ తేదీల విషయంలో గ్రామాల వారీగా అసమానతలు పాటించడంతో అర్హులైన వారిని అనర్హులుగా చూపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంపై ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధ, నిర్వాసితుల పునర్వాసంపై లేదని విమర్శించారు. ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయడంపైనే దృష్టి పెట్టి, బాధితుల సమస్యలను పక్కన పెడుతున్నారని అన్నారు. పోడు భూములకు నష్టపరిహారం అందలేదని, పాత గ్రామాల నుంచి తరలించినప్పటికీ కొత్త కాలనీల్లో స్మశానవాటికలు, దేవాలయాలు, పశువుల కొట్టాలు, మేపు స్థలాలు ఏర్పాటు చేయలేదని తెలిపారు. అలాగే పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ఆరోగ్య సబ్‌సెంటర్లు కూడా తగిన విధంగా ఏర్పాటు కాలేదని చెప్పారు. పేపర్‌పై భూమికి భూమి ఇచ్చినట్లు చూపిస్తున్నప్పటికీ, వాస్తవ పరిస్థితి భిన్నంగా ఉందని, రేషన్ కార్డుల ఆధారంగా కుటుంబాలను గుర్తించినప్పటికీ అందరికీ ఇళ్లు మంజూరు కాలేదని బాధితులు వాపోయారు. దేవీపట్నం మండలంలోని సుమారు 44 గ్రామాల ప్రజలను దశలవారీగా తరలించినప్పటికీ, ఇప్పటికీ పునర్వాస కాలనీల్లో కనీస సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సుమారు 15 గ్రామాల నుంచి 100 మంది గిరిజన నిర్వాసితులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్, రాష్ట్ర కార్యదర్శి కారం రామన్నదొర, యలగాడ నాగేశ్వరరావు, పెసా గ్రామసభ ఉపాధ్యక్షులు కె. సురేష్ రెడ్డి, టి. రాజారెడ్డి, కె. శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో గంజాయి స్మగ్లర్‌పై ఉక్కుపాదం: పీఐటీ ఎన్డీపీఎస్ చట్టం కింద నిందితుడి నిర్బంధం

గంజాయి అక్రమ రవాణా పై ప్రత్యేక నిఘా- కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక



**గొలుగొండ ఏప్రిల్ 25 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లాలో మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు జిల్లా పోలీసులు అత్యంత కఠినమైన చర్యలు తీసుకుంటున్నారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా జారీ చేసిన ఆదేశాల మేరకు నర్సీపట్నం సబ్ డివిజన్ పరిధిలో పోలీసులు ఒక కీలక ఆపరేషన్ నిర్వహించారు. గొలుగొండ మండలం రావణపల్లి గ్రామానికి చెందిన గొర్లి గంగు నాయుడు, అలియాస్ చిన్న (28) అనే వ్యక్తిపై పీఐటీ ఎన్డీపీఎస్ చట్టం, 1988 కింద చర్యలు తీసుకుని అతడిని నిర్బంధించారు. నిందితుడు గంగు నాయుడు అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి అనకాపల్లి మీదుగా ఇతర ప్రాంతాలకు యథేచ్ఛగా గంజాయిని తరలిస్తూ వరుస నేరాలకు పాల్పడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. గతంలో ఇతనిపై గొలుగొండ, పాయకరావుపేటతో పాటు ప్రకాశం జిల్లా టంగుటూరు పోలీస్ స్టేషన్లలో కూడా పలు కేసులు నమోదయ్యాయి. అనేకసార్లు అరెస్ట్ అయి జైలుకు వెళ్లివచ్చినప్పటికీ, అతని ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో పాటు మళ్లీ మళ్లీ అక్రమ రవాణాకు పాల్పడుతుండటంతో ఈసారి మరింత కఠినమైన చట్టాన్ని ప్రయోగించాల్సి వచ్చిందని పోలీసులు వెల్లడించారు. నర్సీపట్నం రూరల్ సిఐ రేవతమ్మ పర్యవేక్షణలో గొలుగొండ ఎస్సై రామారావు మరియు ఎన్డీపీఎస్ సెల్ ఇన్స్పెక్టర్ పిల్లా రమేష్ తమ సిబ్బందితో కలిసి నిందితుడిని అదుపులోకి తీసుకుని జైలుకు తరలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, గంజాయి వ్యాపారం మరియు రవాణా చేసే వారిపై నిరంతర నిఘా ఉంటుందని స్పష్టం చేశారు. చట్టాన్ని అతిక్రమించే నేరస్తులపై కఠిన చర్యలు తప్పవని, జిల్లాను మాదకద్రవ్యాల రహితంగా మార్చేందుకు తమ ప్రయత్నాలు కొనసాగుతాయని ఆయన హెచ్చరించాం

# ప్రభుత్వాసుపత్రికి కేంద్ర ప్రభుత్వ గుర్తింపు.. ప్రజారోగ్య పరిరక్షణలో కూటమిప్రభుత్వ పనితీరుకు నిదర్శనం : ప్రత్తిపాటి

చిలకలూరిపేట 100 పడకల వైద్యశాలకు కేంద్ర ప్రభుత్వ పురస్కారంపై ప్రజల్లో హర్షాతిరేకాలు

ట్రామాకేర్, బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుచేస్తే అన్నీ వసతులు సమకూరినట్టే

ఆసుపత్రి అడ్వైజరీ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి

ఎమ్మెల్యే ప్రత్తిపాటి చొరవ, సహకారం వల్లే ఆసుపత్రికి కేంద్ర ప్రభుత్వ పురస్కారం : ప్రభుత్వాసుపత్రి వైద్యులు





**చిలకలూరిపేట ఏప్రిల్ 25 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వాసుపత్రి ఉత్తమ వైద్యసేవలతో కేంద్ర ప్రభుత్వ అవార్డు సాధించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నానని, కూటమి ప్రభుత్వం ప్రజారోగ్య రక్షణకు ఇస్తున్న ప్రాధాన్యతకు ఈ తరహా పురస్కారాలు నిదర్శనమని, భవిష్యత్ లోనూ ఆసుపత్రి వైద్య, వైద్యేతర సిబ్బంది మెరుగైన, నాణ్యమైన వైద్యసేవలు అందించి, ప్రజల మన్ననలు పొందాలని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. శనివారం సాయంత్రం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో జరిగిన ఆసుపత్రి అడ్వైజరీ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో భాగంగా ఆయన మీడియాతో మాట్లాడారు. అనంతరం ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడిన ఎమ్మెల్యే, వారి యోగక్షేమాలు విచారించి, అక్కడ అందుతున్న వైద్యసేవలు, వైద్య సిబ్బంది పనితీరు గురించి ఆరాతీశారు.

**వైద్య సిబ్బంది ఉత్తమ పనితీరు వల్లే కేంద్రప్రభుత్వ పురస్కారం**

ఉత్తమ పనితీరుతో పాటు.. రోగులకు అందించే వైద్యసేవల్లో మెరుగైన ప్రమాణాలు పాటిస్తున్నందుకు గాను. చిలకలూరిపేట ఏరియా ప్రభుత్వ వైద్యశాలకు కేంద్ర ప్రభుత్వ పురస్కారం నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ స్టాండర్డ్స్ గుర్తింపు లభించడంపై ఆసుపత్రి వైద్య, వైద్యేతర సిబ్బందిని అభినందిస్తున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. ఈ గుర్తింపు ద్వారా ప్రభుత్వాసుపత్రి నిర్వహణకు గాను కేంద్రప్రభుత్వం మూడేళ్లపాటు, ఏటా రూ.10 లక్షల చొప్పున 30 లక్షల నిధులు వస్తాయని ప్రత్తిపాటి చెప్పారు. రాష్ట్రంలో కేవలం 5 ప్రభుత్వాసుపత్రులకు మాత్రమే ఈ విధమైన పురస్కారం లభించిందన్నారు.

**ట్రామాకేర్, బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుచేస్తే అన్నివసతులు సమకూరినట్టే..**

ప్రతి రోజూ ఆసుపత్రికి 350 నుంచి 500 మంది ఔట్ పేషెంట్ రోగులు వస్తున్నారని, ఆసుపత్రి నిర్వహణకు అవసరమైన అన్ని సౌకర్యాలను కూటమిప్రభుత్వం వచ్చాకే ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వాసుపత్రిలో ట్రామాకేర్, బ్లడ్ బ్యాంక్ కేంద్రాలు ఏర్పాటుచేస్తే అన్ని వసతులు సమకూర్చినట్టు అవుతుందన్నారు. రూ.9 కోట్ల నిధులతో ఆసుపత్రిని అభివృద్ధి చేసినట్టు ప్రత్తిపాటి చెప్పారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాసరావు నేతృత్వంలోని వైద్య, వైద్యేతర సిబ్బంది ఆసుపత్రి అభివృద్ధికి మరింత కృషి చేయాలని ప్రత్తిపాటి ఈ సందర్భంగా సూచించారు.

**ప్రత్తిపాటి చొరవ, సహకారం వల్లే ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు**

స్థానిక నియోజకవర్గంతో పాటు.. చుట్టపక్కల నియోజకవర్గాల ప్రజల ఆరోగ్య సమస్యల్ని దృష్టిలో పెట్టుకొని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ప్రత్యేక చొరవ తీసుకొని అసుపత్రిని అన్నివిధాల అభివృద్ధి చేశారని ప్రభుత్వాసుపత్రి వైద్యులు తెలిపారు. ఆసుపత్రికి ఈ వసతులు కావాలి.... ఇన్ని నిధులు కావాలని తాము ఆయనకు చెప్పిన వెంటనే, ప్రభుత్వాన్ని సంప్రదించి వాటి మంజూరుపై దృష్టిపెట్టే వారని చెప్పారు. ఆయన సహకారం లేకుంటే తాము రోగులకు ఉత్తమ సేవలు అందించలేకపోయేవాళ్లమని, నేడు కేంద్ర ప్రభుత్వ పురస్కారం లభించేది కాదని వారు అభిప్రాయపడ్డారు. ప్రత్తిపాటి నాయకత్వంలోనే 100 పడకల ప్రభుత్వాసుపత్రి 500 పడకలకు అప్ గ్రేడ్ అవ్వాలని ఆశిస్తున్నామని వైద్యులు తెలిపారు. సమావేశంలో చిలకలూరిపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరీముల్లా మాజీ మున్సిపల్ చైర్మన్ రఫని పార్టీ పట్టణ అధ్యక్షులు సమద్ ఖాన్ చిలకలూరిపేట రూరల్ మండలం అధ్యక్షులు జువ్వాజి మదన్మోహన్ , పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దు మాల రవి , నియోజకవర్గ యువత అధ్యక్షులు సాయి , గవర్నమెంట్ హాస్పటల్ సూపర్డెంట్ , మురుకొండ మల్లిబాబు , బేరింగ్ మౌలాలి ,మచ్చ వెంకటేశ్వర్లు, పుల్లగూర భరత్ , నక్క నరసింహ , హాస్పటల్ అడ్వైజర్ కమిటీ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పి వి ఎన్ మాధవ్ ను ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబానా మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు

పలు అంశాలపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పి వివిఎన్ మాధవన్ కలిసిన షబానా



**అమరావతి శ్రీశైలం ఏప్రిల్ 25 (అఖండ భూమి న్యూస్):** అమరావతిలోని మాధవ్ నివాసంలో జరిగిన ఈ భేటీలో పలు రాజకీయ అంశాలు చర్చకు వచ్చాయి.

**సన్మానం:** రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్న మాధవ్‌ను మోమిన్ షబానా శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. శ్రీశైలం నియోజకవర్గం పై చర్చ ప్రధానంగా శ్రీశైలం నియోజకవర్గంలోని తాజా రాజకీయ పరిస్థితులు పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్ర శిక్షణ కార్యక్రమం , మన ఊరు – మన జెండా ఆత్మకూరు పట్టణంలో చలివేంద్రం ఏర్పాటు , స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ూ×=వంటి కార్యక్రమాలు చేపట్టి విజయవంతంగా పూర్తి చేయడంతో, రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పివిఎన్ మాధవ్ గారు, మోమిన్ షబానా గారిని అభినందించారు. మరియు పలు కీలక అభివృద్ధి అంశాలపై ఈ సందర్భంగా చర్చించినట్లు ఆమె పేర్కొన్నారు.

**పార్టీ బలోపేత:** నియోజకవర్గ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడం మరియు ప్రజా సమస్యల పరిష్కారంపై రాష్ట్ర అధ్యక్షుడికి షబానా వివరించారు.

# సుండి పెంట గ్రామంలో క్రైమ్ ఎగైనెస్ట్ ఉమెన్ మరియు చిల్డ్రన్ సేఫ్టీ గురించి అవగాహన ఏర్పాటు. చేసిన సీఐ

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఏర్పాటుచేసిన సీఐ గంట సుబ్బారావు







**శ్రీశైలం ఏప్రిల్ 25 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఖూా ఆదేశాలమేరకు ఆత్మకూరు డిఎస్పీ గారి సూచనలతో సుండిపెంట రింగు పార్కు దగ్గర మహిళలతో "క్రైమ్ ఎగైనెస్ట్ ఉమెన్ మరియు చిల్డ్రన్ సేఫ్టీ గురించి అవేర్నెస్ కల్పించడం జరిగింది. మహిళలకు సంబంధించిన చట్టాల గురించి మరియు ప్రతి మహిళ తమ సెల్ ఫోన్లలో శక్తి యాప్ నిక్షిప్తం చేసుకోవాలని తెలియజేస్తూ శక్తి ప్రయోజనాల గురించి వివరించడం జరిగింది.మహిళలు ఏదైనా ప్రమాదంలో ఉన్నప్పుడు శక్తి యాప్ నెంబర్ 7993485111కు కాల్ చేసి సహాయం పొందవచ్చునని వివరించడం జరిగింది. మాదకద్రవ్యాలైన గాంజా, హెరాయిన్ ఇతర మత్తు పదార్థాలు గురించి ఏదైనా తెలిసిన ఈగల్"అని ఒక వింగ్ ఉన్నదని దానికి 1972 కాల్ చేయవచ్చునని తెలపటమైనది. సైబర్ నేరాలు జరిగినచో టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫోన్ చేయాలని అలాగే బాల్యవివాహాలు, చిన్న పిల్లలపై నేరాలు జరిగినచో 1098 కు ఫిర్యాదు చేయవచ్చు అని తెలపట మైనది అత్యవసర పరిస్థితులలో టోల్ ఫ్రీ నెంబర్స్ 100 మరియు112 కు ఫోన్ చేసి పోలీసువారి తక్షణ సహాయం పొందవచ్చునని సున్నిపెంట సీఐ గంటా సుబ్బారావు తెలిపారు.

# కొమిరలో అభివృద్ధి పనుల నాణ్యతను తనిఖీ చేసిన ఎంపీడీవో శ్రీనివాసరావు

నాణ్యత పాటించకుంటే చర్యలు తప్పవు






**గొలుగొండ ఏప్రిల్ 25 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండమండలంలోని కొమిర గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పలు అభివృద్ధి పనులను ఎంపీడీవో శ్రీనివాసరావు శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వం కేటాయించిన రూ. 15లక్షల నిధులతో చేపట్టిన సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ పనుల పురోగతిని ఆయన సమగ్రంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పనుల నాణ్యత, అమలు విధానం మరియు కార్మికులకు అందుతున్న సౌకర్యాలపై ఎంపీడీవో ప్రత్యేకంగా దృష్టి సారించారు. పనులు ప్రణాళిక ప్రకారం జరుగుతున్నాయా లేదా అనే విషయాన్ని పరిశీలించిన ఆయన, నిర్మాణాల్లో ఎలాంటి లోపాలు ఉండకూడదని స్పష్టం చేశారు. నాణ్యత విషయంలో రాజీ పడకుండా పనులను నిర్ణీత కాలపరిమితిలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులు మరియు కాంట్రాక్టర్లకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అనంతరం గ్రామంలో పశువుల కోసం ఏర్పాటు చేసిన మంచినీటి తొట్టెలను ఆయన సందర్శించారు. పశువులకు ఎప్పటికప్పుడు తాగునీరు అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని, పశు సంవర్ధక రంగానికి ఊతమిచ్చే ఇలాంటి సదుపాయాలను గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామంలోని చెత్త నిర్వహణ షెడ్‌ను సందర్శించిన ఎంపీడీవో, వ్యర్థాల నిర్వహణ విధానంపై సమీక్ష నిర్వహించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, చెత్తను సక్రమంగా వేరు చేసి గ్రామ పారిశుధ్యానికి సహకరించాలని ఆయన గ్రామస్థులకు అవగాహన కల్పించారు. పారిశుధ్య నిర్వహణలో అలసత్వం వహించకూడదని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డీజిల్ లేకపోవడంతో మూతపడ్డ డీజిల్ పంపు



**పుల్లల చెరువు ఏప్రిల్ 25 (అఖండ భూమి న్యూస్):** పుల్లల చెరువు మండలం లో ఇంధన కొరత తీవ్ర సమస్యగా మారింది. పుల్లల చెరువు పెట్రోల్ బంకులో డీజిల్, నిల్వలు పూర్తిగా ఖాళీ కావడంతో డీజిల్ పంప్ తాత్కాలికంగా మూసివేశారు.దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఉదయం నుంచే ఇంధనం కోసం బంకుకు వచ్చిన వాహనాలు, కార్లు, ఆటోలు తిరిగి వెనుదిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా అత్యవసర పనుల కోసం బయలుదేరిన వారు ఇంధనం దొరకక ఇబ్బందులకు గురయ్యారు. కొంతమంది వాహనదారులు సమీప గ్రామాల నుంచి పట్టణాలకు వెళ్లి ఇంధనం తీసుకురావాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇంధన సరఫరాలో అంతరాయం కలగడంతో ఈ పరిస్థితి ఏర్పడినట్లు బంకు నిర్వాహకులు తెలిపారు. సరఫరా త్వరలోనే పునరుద్ధరించబడుతుందని,ఒకటి రెండు రోజుల్లో సమస్య పరిష్కారం అవుతుందని చెప్పారు. ఇంధనం అందుబాటులో లేకపోవడంతో రవాణా సేవలపై కూడా ప్రభావం పడింది. ఆటో, ట్రాక్టర్ డ్రైవర్లు తమ సేవలను తాత్కాలికంగా నిలిపివేయాల్సి వచ్చింది. విద్యార్థులు, ఉద్యోగులు తమ గమ్యస్థానాలకు చేరుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి ఇంధన సరఫరాను సక్రమంగా నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ సమస్య త్వరగా పరిష్కరించకపోతే రవాణా వ్యవస్థ పూర్తిగా స్థంభించే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# కొత్తపాలెంలో రాష్ట్రస్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు

హోరా హోరీగా రాష్ట్రస్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు.

4 పళ్ళ విభాగంలో వేటపాలెం ఫస్ట్.



**మాచవరం, ఏప్రిల్ 25 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలంలోని కొత్తపాల గ్రామంలో వేంచేస్తున్న గంగా పార్వతి సమేత నీలకంటేశ్వర స్వామి వారి 21వ కళ్యాణ మహోత్సవ సందర్భంగా రాష్ట్రస్థాయి ఎడ్ల బండ లాగుడు, బలప్రదర్శన పోటీలు హోరహోరిగా కొనసాగుతున్నాయని రాష్ట్ర అగ్రికల్చర్ కార్పొరేషన్ మిషన్ డైరెక్టర్ యామని రామారావు అన్నారు. నాలుగు పళ్ళ ఏ భాగంలో... ఆర్కే బుల్స్, అత్తోట శిరీష చౌదరి,శివకృష్ణ చౌదరి, వేటపాలెం గ్రామం బాపట్ల జిల్లాకు చెందిన ఎడ్ల జత 4966 అడుగుల దూరాన్ని లాగి.మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. చాగంటి శ్రీనివాసరావు చౌదరి, కొండేపాడు గ్రామం ప్రత్తిపాడు మండలం 4955 అడుగుల దూరాన్ని లాగి ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. ఎర్రం రాజశేఖర్, యశ్వంత్, దొండపాడు, నరసరావుపేట, చెందిన ఎడ్ల జత 4826 అడుగుల దూరాన్ని లాగే తృతీస్థానని కైవసం చేసుకున్నాయి. బహుమతులు వరుసగా 35వేలు,30వేలు,25 వేలు,20వేలు,15వేలు,10వేలు,8వేలు,6వేలు,నగదు తోపాటు షీల్డ్ కమిటీ సభ్యులు అందజేశారు. ఎడ్ల జతలతో వచ్చిన సోదరులకు బోజన వసతి కల్పించారు.

# బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు ఐసిడిఎస్ సిడిపిఓ రాజేశ్వరి




**మాచవరం ఏప్రిల్ 25 (అఖండ భూమి న్యూస్):** బాల్యవివాహాలు చేస్తే కఠిన చర్ల తీసుకుంటామని పిడుగురాళ్ల ఐసిడిఎస్ సిడిపిఓ రాజేశ్వరి అన్నారు. శనివారం రాత్రి మాచవరం మండలం మోర్జంపాడు గ్రామంలోని ఓసి అంగన్వాడీ సెంటర్లో కిషోర్ వికాసం కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా సిడిపిఓ రాజేశ్వరి మాట్లాడుతూ బాల్య వివాహాలతో పాటు సమ్మర్లో డ్రాప్ అవుట్ ను గుర్తించాలన్నారు. అలాగే గర్భవతులకు బాలింతలకు సకాలంలో పౌష్టిక ఆహారాన్ని అందజేసి వారి ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వెంకటలక్ష్మి వయా గ్రామాల అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు గర్భవతులు మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.

# మేడేను కార్మిక వర్గ దీక్ష దినంగా పాటించాలి

**ఏఐఎఫ్టీయూ ఆధ్వర్యంలో మేడే కరపత్రం ఆవిష్కరణ**

**బెల్లంపల్లి ఏప్రిల్ 25 (అఖండ భూమి న్యూస్):** దేశంలో తీవ్రమైన ఆర్థిక సంక్షోభం ఉంది.ఈ సంస్ సోభాన్ని కార్మికులపై చేయడానికి కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అనేక కార్మిక వ్యతిరేక, ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నది.ఈ పదేళ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ పరిశ్రమల మూసివేత,వాటాల విక్రయం,స్వదేశీ విదేశీ కార్పొరేట్ కంపెనీలకు లాభాలు సేవకుర్తి పెట్టడం లాంటి కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడింది.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఈ విధానాలన్నీ ప్రజల కోసమేనని బుకాయిస్తూ దీనినే అభివృద్ధిగా చెప్పుకుంటున్నది.కేంద్ర ప్రభుత్వం ఈ కార్మిక వ్యతిరేక విధానాలను,శ్రామిక శక్తి గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం(ఏఐఎఫ్టీయూ) తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది.కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు లాభాలలో నడుస్తున్న కీలక రంగమైన బొగ్గు పరిశ్రమను 100% విదేశీ,స్వదేశీ పెట్టుబడిదారులకు తలుపులు తెరవడానికి ఆమోదించడం దుర్మార్గమైన చర్య.గత యూపీఏ ప్రభుత్వం 243.బొగ్గు బ్లాక్ లను క్యాప్టివ్ మైన్స్ గా వేలం ద్వారా బడా పెట్టుబడి దారి కంపెనీలకు అప్పగించినప్పుడు నీతులు వల్లించిన ఎన్ డి ఏ నేడు ఏకంగా నూటికి నూరు శాతం బొగ్గు



రంగాన్ని విదేశీ స్వదేశీ కార్పొరేట్ కంపెనీలకు తెగ నమ్మే కుట్రకు పాల్పడుతున్నది.మరొకవైపు సింగరేణిలో కాంట్రాక్టు కరణ అమలు జరుగుతున్నది ఇప్పటికే 60% పైగా సుమారు 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులు సింగరేణి పనులు చేస్తున్నారనేది వాస్తవం.కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఇలాంటి కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటమే ఏకైక మార్గమని,శ్రామిక శక్తి గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం(ఏఐఎఫ్టీయూ) పిలుపునిస్తున్నది.సింగరేణి ప్రభుత్వ రంగంలోని బొగ్గు పరిశ్రమల సంస్థ. ఇందులో తెలంగాణ ప్రభుత్వానికి 51% కేంద్ర ప్రభుత్వానికి 49% ఈక్విటీ వాట ఉంది. అయితే కేంద్ర ప్రభుత్వం వేలం వేస్తున్న బొగ్గు గనుల జాబితాలో సింగరేణి ఏరియాలో ఉన్న శ్రావణ్ పల్లి బొగ్గు బ్లాకులను చేర్చారు.మైన్స్ అండ్ మినరల్ డెవలప్మెంట్ అండ్ రెగ్యులాషన్(ఎంఎండిఆర్)చట్టంలో ఉన్న సెక్షన్ 11ఏ/ 17/(2) ప్రకారం గనిని వేలంవేసి గనుల జాబితా నుంచి తొలగించాలి.సింగరేణి ఏరియాలో ఉన్న ఈ గనిని సింగరేణికి కేటాయించాలి. అదేవిధంగా గోదావరి లోయ ప్రాంతంలోని బొగ్గు నిలువల క్షేత్రంగా సింగరేణి గుర్తించిన ప్రాంతంలో ఉన్న గనులను కూడా ఇదే చట్ట ప్రకారం సింగరేణి కేటాయించాలి అని శ్రామిక శక్తి గోదావరి లోయ బొగ్గు గాని కార్మిక సంఘం(ఏఐఎఫ్టీయూ) కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.తమ విముక్తి కోసం ఇతర రంగాల ప్రజలు చేస్తున్న ప్రజా విప్లవ ఉద్యమాలకు కార్మిక వర్గం నాయకత్వం వహించాలని ఒక ప్రకటనలో ఎం.పోశమల్లు రాష్ట్ర కార్యదర్శి శ్రామిక శక్తి గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం.తెలంగాణ తెలిపారు...

# ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా గొలుగొండ పీహెచ్‌సీలో అవగాహన కార్యక్రమం

**-మలేరియా వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. డా. శ్యామ్**




**గొలుగొండ ఏప్రిల్ 25 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్యాధికారి డా. శ్యామ్ ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలేరియా వ్యాధి దోమ కాటు ద్వారా వ్యాపిస్తుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, దోమల పెరుగుదలను అరికట్టేందుకు పరిశుభ్రత పాటించాలని తెలిపారు. అలాగే రాత్రి వేళల్లో దోమతెరలు వినియోగించడం, పూర్తి చేతుల దుస్తులు ధరించడం ద్వారా మలేరియా నుంచి రక్షణ పొందవచ్చన్నారు. జ్వరం, వణుకు, తలనొప్పి వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సూపర్వైజర్లు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# లిల్లీపుట్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఏప్రిల్ 25 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణం 25వ వార్డు యోగేశ్వర కాలనీ లోని లిల్లీపుట్ పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా నిర్వహించి వారికి బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాన్ని నిర్వహించి విద్యార్థుల ఫలితాలను తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రామకృష్ణ మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ ఒక మైళ్ళు రాయి వంటిదని, విద్యార్థులు అందరూ ఎంతో చక్కగా ఆటపాటలతో విద్య నేర్చుకోవడం జరిగిందన్నారు, భవిష్యత్తులో ప్రతి ఒక్కరు ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ గ్రాడ్యుయేషన్ డే లో ప్రిన్సిపాల్ దాస్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకులపై క్రమశిక్షణ చర్యలు

**మున్సిపల్ ఎన్నికల్లో పార్టీకి వ్యతిరేకంగా పనిచేశారని..**




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఏప్రిల్ 25 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, గత మున్సిపల్ ఎన్నికల్లో 17వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన ఏ బి శ్రీదేవి చిన్నా ఓటమికి సొంత పార్టీ నాయకులు అజ్జు భాయ్, ఫయాజ్ కారణమయ్యారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్ జిల్లా అధ్యక్షుడు కాట్ పల్లి నగేష్ రెడ్డికి ఫిర్యాదు చేయడంతో ఈనెల 16న నాయకులకు షోకాస్ నోటీసులు జారీ చేసి వివరణ కోరారు. సరైన ఆధారాలు సమర్పించకపోవడంతో, జిల్లా అధ్యక్షుడు నగేష్ రెడ్డి క్రమశిక్షణను ఉల్లంఘించి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లు, అనేక ఫిర్యాదులు వచ్చాయని పార్టీ క్రమశిక్షణలో భాగంగా శనివారం అజ్జు భాయ్, ఫయాజ్ లను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. ఈ వార్త కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రకంపనలు సృష్టించింది. మున్సిపల్ ఎన్నికల్లో రెబల్గా పోటీ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పట్టణ అధ్యక్షుడిపై ఒత్తిడి తీసుకొస్తున్నట్టు తెలిసింది.

**మరో ప్రతినిధి సస్పెండ్ కాబోతున్నారని ప్రచారం?**

మరో నాలుగు ఐదు రోజుల్లో మరో ప్రతినిధి సస్పెండ్ కు గురి కాబోతున్నారని ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతుంది. సొంత పార్టీ నాయకులే అధిష్టానానికి ఫిర్యాదు చేసినట్లు సమాచారం..? ఎవరా ప్రతినిధి అని నాయకుల్లో ఉత్కంఠ పెరిగింది. ఏది ఏమైనా ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీలో మాత్రం ఇలా క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం మొదటిసారని నాయకులు, ప్రజలు చర్చించుకుంటున్నారు.

# ఖాళీగా ఉన్న డిప్యూటీ తహసీల్దార్ పోస్ట్ త్వరగా భర్తీ చేయాలి : కొమ్ము గణేష్...!



**నల్లగొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మండలం ఏప్రిల్ 25 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ పరిధిలోని చండూరు మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ పోస్టు ఖాళీగా ఉండటం వల్ల ప్రజలకు అందాల్సిన సేవలు తీవ్రంగా ఆలస్యం అవుతున్నాయి అని సామాజిక ఉద్యమకారుడు కొమ్ము గణేష్ అన్నారు,రోజువారీగా జరిగే భూసంబంధిత పనులు, ఆదాయ ధృవపత్రాలు,పాస్‌బుక్ నమోదు,పట్టా మార్పులు వంటి కీలక సేవలు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడింది,డిప్యూటీ తహసీల్దార్ లేకపోవడంతో కార్యాలయంలో ఉన్న ఇతర సిబ్బందిపై అదనపు పని భారం పడుతోంది..దీనివల్ల వారు సమయానికి పనులు పూర్తి చేయలేక ఇబ్బందులు పడుతున్నారు..ప్రజలు రోజులు గడిచినా తమ పనులు పూర్తి కాకపోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు అని అన్నారు,ఈ సమస్యను వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి, ఖాళీగా ఉన్న డిప్యూటీ తహసీల్దార్ పోస్టును తక్షణమే భర్తీ చేయాలని కొమ్ము గణేష్ కోరారు,లేకపోతే ప్రజలకు ఇబ్బందులు మరింత పెరిగే అవకాశం ఉంది అన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా పెట్రోల్ కష్టాలు..!




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 25 (అఖండ భూమి న్యూస్):** 'నో స్టాక్' బోర్డులతో దర్శనమిస్తున్న వందలాది పెట్రోల్ బంకులు. పలుచోట్ల పెట్రోల్ బంకుల దగ్గర బారులు తీరిన వాహనదారులు. పెట్రోల్ అధిక రేట్లకు విక్రయిస్తున్నారని వాహనదారుల ఆగ్రహం.

# పోలీస్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం





**బెల్లంపల్లి ఏప్రిల్ 25(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లపల్లి పట్టణ పోలీస్ ఆధ్వర్యంలో శనివారం కాల్ టెక్స్ ఫ్లయ్ ఓవర్ మీద చలివేంద్ర కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రారంభోత్సవనికి ముఖ్య అతిధిగా డీసీపీ భాస్కర్ హాజరయ్యారు. అయన చేతుల మీదుగా చలివేంద్రాన్ని ప్రారంబించారు.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ...ఎండలు ఎక్కువగా ఉన్నందున ప్రయాణికులను దృష్టిలో పెట్టుకొని వారి సౌకర్యర్థం చలివెంద్రాన్ని ప్రారంభించినట్టు వారు తెలిపారు.అలాగే ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన బెల్లంపల్లి పోలీస్ వారిని డిసిపీ అభినందించారు.ఈ నెల 25 నుండి ప్రభుత్వం పాఠశాలకు వేసవికాలం సెలవులు ఇవ్వడం జరిగిందన్నారు.సెలవుల కారణంగా చాలామంది ఇండ్లకు తలలు వేసి జాతరాలకు వెళ్లడం,పెళ్లిళ్లకు వెళ్లడం విహార యాత్రసలకు వెళ్లడం లాంటివి చేస్తారన్నారు.ఆలా వెళ్లే సమయంలో దొంగతనాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి,ఊరికి వెళ్లే సమయాలల్లో స్థానిక పోలీస్ స్టేషన్లో చెప్పి వారివారి ప్రయాణాలు వెళ్లాలని వివరించారు.మీరు వెళ్ళివచ్చే సరికి పోలీస్ వారు ఆ ఏరియాలో నిఘా ఎక్కువ పిచడం జరుగుతుందన్నారు.అలాగే ఎండాకాలంలో కొంతమంది ఇంటికి తాలాలు వేసి రాత్రి బిల్డింగులపైన పడుకుంటారు,ఆలా బిలగింగుల పైన పడుకునేవారు తగు జాగ్రత్తలు తీస్కోవాలని అయన సూచించారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసీపీ,రూరల్ సిఐ,3 టౌన్ ఎస్ఐ,పోలీస్ సిబ్బంది ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు...

# పిల్లల ఎదుగుదలపై తల్లిదండ్రులకు అవగాహన సదస్సు

**మానసిక వికాసం- ఆధునిక విద్యా విధానాలపై..**

**-ఎమ్మార్ గార్డెన్ లో.. అకాడమిక్ ఎక్స్ లెన్స్ అవార్డు..**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఏప్రిల్ 25 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పిల్లల మానసిక వికాసం, విలువల పెంపకం, ఆధునిక విద్య విధానాల్లో తల్లిదండ్రుల భాగస్వామ్యం, తల్లిదండ్రులు పిల్లలతో సానుకూలంగా మెలగడం, వారి భావాన్ని అర్థం చేసుకోవడం, చదువుతోపాటు సంస్కారం క్రమశిక్షణను పెంపొందించడంపై, తల్లిదండ్రులకు పిల్లల విజయాల్లో వారి పాత్ర ఎంత ముఖ్యమో తెలియజేయడానికి శ్రీ భాషిత పాఠశాల శ్రీకారం చుట్టింది. శనివారం పెర్కిట్ లోని ఎమ్మార్ గార్డెన్ లో పిల్లల తల్లిదండ్రులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా ప్రముఖ మోటివేటర్ తిరునగరి శ్రీహరి (సైకాలజిస్ట్, పేరెంట్ కోచ్) మదన్ మహిపాల్ (ఎడ్యుకేషనల్ కౌన్సిలర్), ఈడోస్ సీఈవో లక్ష్మీకాంత్ లు హాజరయ్యారు. "ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్"నీ శ్రీ భాషిత పాఠశాల ఎలా వినియోగించుకుంటుంది అనే విషయాన్ని వారు వివరించారు. ఇప్పుడున్న పోటీ ప్రపంచంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యార్థులకు ఎలా ఉపయోగపడుతుంది, పోటీ పరీక్షలకు టైం మేనేజ్మెంట్ ఎలా ఉండాలి, వెనుకబడిన విద్యార్థుల కోసం శ్రీ భాషిత పాఠశాల ఏ పిక్ ప్రోగ్రాం ద్వారా విద్యార్థులకు ముందంజలో తీసుకురావడానికి చాలా ప్రయత్నాలు చేస్తున్నారని, ఇలాంటి నూతన టెక్నాలజీని ఉపయోగిస్తున్న శ్రీ భాషిత పాఠశాల యజమాన్యాన్ని అభినందించారు. కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని తల్లిదండ్రుల అభ్యర్థన మేరకు నిర్వహించమన్నారు. ప్రతి తల్లి తండ్రి తన పిల్లల భవిష్యత్తుపై ఉన్న ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చడం మా బాధ్యతగా భావిస్తున్నామన్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయుల సమన్వయం ఎంతో అవసరమని, వారు అనుకున్న లక్ష్యాన్ని సాధించడంలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర అవసరమని తెలిపారు. అనంతరం విశిష్ట ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఐఐటి/నీట్ మెడల్స్, ఒలంపియాడ్ మెడల్స్ అందజేశారు. విద్యార్థుల కృషి, పట్టుదల మరియు సాధించిన విజయాలను అభినందిస్తూ వారికి సర్టిఫికెట్లు, మెడిల్స్ లో అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టర్ మరియు ప్రధాన గణన అధికారి, కామారెడ్డి

**జనగణన-2027: స్వీయ గణనకు అవకాశం**

**26-04-2026 నుండి 10-05-2026 వరకు**

**https://se.census.gov.in పోర్టల్‌లో నమోదు చేసుకోండి..**

**ప్రజలందరూ భాగస్వాములు కావాలి: కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్..**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 25 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి: జనగణన--2027 కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న గృహ లెక్కింపు మరియు గృహ గణన హెచ్ఎల్ఓ ప్రక్రియకు సంబంధించి స్వీయ గణన కార్యక్రమం తేదీ: 26-04-2026 నుండి 10-05-2026 వరకు నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ , ప్రధాన గణన అధికారి శ్రీ ఆశిష్ సంగ్వాన్ శనివారం తెలిపారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. "ప్రజల సౌకర్యార్థం కేంద్ర ప్రభుత్వం స్వీయ గణన కోసం ప్రత్యేకంగా హ్ట్జూం://ంవ.ఎవఅంబం.గ్రశీజ.ఆఅ వెబ్ పోర్టల్‌ను అందుబాటులో ఉంచింది. ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం



చేసుకోవాలి" అని పిలుపునిచ్చారు.

స్వీయ గణన విధానం:

1. ప్రతి కుటుంబం తమ గృహ వివరాలను స్వయంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు.
2. మొబైల్ ఫోన్, కంప్యూటర్ లేదా ఇంటర్నెట్ సౌకర్యం ఉన్న ఏ పరికరం ద్వారా అయినా ఈ ప్రక్రియ పూర్తి చేయవచ్చు.
3. నమోదు పూర్తయిన తర్వాత ఒక ప్రత్యేక గుర్తింపు సంఖ్య లభిస్తుంది.
4. ఆ గుర్తింపు సంఖ్యను మీ ఇంటికి వచ్చే ఎన్యూమరేటర్‌కు తప్పనిసరిగా తెలియజేయాలి.
5. నమోదు చేసిన వివరాలను అవసరమైతే తర్వాత సవరించుకునే అవకాశం కూడా ఉంది. "జనగణన ద్వారా సేకరించే సమాచారం ఆధారంగానే దేశ, రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికలు రూపొందుతాయి. కాబట్టి ప్రతి ఒక్కరూ బాధ్యతగా సరైన సమాచారం నమోదు చేయాలి. జిల్లా ప్రజలందరూ స్వీయ లెక్కింపు ప్రక్రియలో చురుగ్గా పాల్గొని జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి" అని కలెక్టర్ కోరారు.

ముఖ్యమైన తేదీలు:

- య గణన: 26-04-2026 నుండి 10-05-2026 వరకు
- గృహ లెక్కింపు గృహ గణన -- హెచ్ఎల్ఓ: 11-05-2026 నుండి 09-06-2026 వరకు

ఈ కార్యక్రమంలో ప్రతి కుటుంబం తప్పనిసరిగా పాల్గొనవలసిందిగా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# రైతన్నల కోసం చలి వేంద్రాన్ని ఏర్పాటు చేసిన టిఆర్ ఫౌండేషన్...!



**నల్లగొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మండలం**

**ఏప్రిల్ 25 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ పరిధిలోని చండూరు మండలంలోని పుల్లెంల గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో టిఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొబ్బల వెంకట్ రామ్ రెడ్డి(టామ్ రెడ్డి)సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని రైతులు,కొనుగోలు కేంద్ర నిర్వాహకులతో కలిసి ప్రారంభించిన బొబ్బల మురళి మనోహర్ రెడ్డి,ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వేసవి కాలంలో రైతుల కోసం కొనుగోళ్ల కేంద్రాల్లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన టిఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొబ్బల వెంకట్ రామ్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు..భవిష్యత్తులో రైతు కుటుంబాల కోసం మరెన్నో కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు..రైతులకు చల్లని త్రాగునీరు అందించడం చాలా అవసరం,ఎందుకంటే వేడి వాతావరణంలో వారు చాలా శ్రమపడతారు మరియు నీరు త్రాగడం వారి ఆరోగ్యానికి చాలా ముఖ్యం,చల్లని నీరు త్రాగడం వల్ల వారు వేడిగా ఉండకుండా మరియు శక్తిని కోల్పోకుండా ఉంటారరని అందుకోసమే పుల్లెంల గ్రామంలోని ధాన్యం కొనుగోళ్ల కేంద్రంలో చలి వేంద్రాన్ని ఏర్పాటు చేశామని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు..మట్టి కుండల స్థానంలో చల్లని వాటర్ టిన్స్ ఏర్పాటు చేయడమని అభినందనీయమన్నారు..ఈ సందర్భంగా నిర్వాహకులకు ధన్యవాదములు తెలియజేసారు..ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ వార్డు సభ్యులు నకిరేకంటి లింగస్వామి గౌడ్,పిన్నింటి నరేందర్ రెడ్డి,చెరుకు లింగయ్య,పేసర్ల హరీష్,కొడతం కిరణ్ కుమార్ రెడ్డి,పోలె రవి,ఇరిగి శివ,ముక్కాముల సైదులు,ముక్కాముల రాజు,ఇరిగి వెంకన్న,మందడి నర్సి రెడ్డి,పోలె మల్లయ్య,పోలె శ్రీను,మంగలపెల్లి శ్రవణ్,నకిరేకంటి రాకేష్,ముక్కాముల నరేష్,పాలకూరి వాసు మరియు కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు...

# పాంచజన్యం పేరుతో ఐదు హామీలు ప్రకటించిన కవిత...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 25 (అఖండ భూమి న్యూస్):**

1. విద్య: ప్రైవేట్ స్కూళ్లలో కూడా ఫ్రీగా విద్య అందిస్తాం..
2. వైద్యం: ఏ రోగమైనా రానీ, ఏ ఆస్పత్రైనా సరే ఉచితంగా అందిస్తాం..
3. వ్యవసాయం: రైతే రాజు అన్న నినాదాన్ని నిజం చేస్తాం..
4. ఉపాధి: రూ.2 లక్షల-రూ.20 కోట్ల వరకు యువతకు రుణాలు.. మొదటి ఏడాదిలోనే సింగిల్ నోటిఫికేషన్‌లో 4 లక్షల ఉద్యోగాలు.. ఉద్యమకారులకు లక్ష సూపర్ న్యూమరీ ఉద్యోగాలు ఇస్తాం..
5. సామాజిక న్యాయం సాధించాల్సిందే-కవిత

# డీజిల్ లేకపోవడంతో మూతపడ్డ డీజిల్ పంపు



**పుల్లల చెరువు అఖండ భూమి ఏప్రిల్ 25 న్యూస్:** పుల్లల చెరువు మండలం లో ఇంధన కొరత తీవ్ర సమస్యగా మారింది. పుల్లల చెరువు పెట్రోల్ బంకులో డీజిల్, నిల్వలు పూర్తిగా ఖాళీ కావడంతో డీజిల్ పంప్ తాత్కాలికంగా మూసివేశారు.దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఉదయం నుంచే ఇంధనం కోసం బంకుకు వచ్చిన వాహనాలు, కార్లు, ఆటోలు తిరిగి వెనుదిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా అత్యవసర పనుల కోసం బయలుదేరిన వారు ఇంధనం దొరకక ఇబ్బందులకు గురయ్యారు. కొంతమంది వాహనదారులు సమీప గ్రామాల నుంచి పట్టణాలకు వెళ్లి ఇంధనం తీసుకురావాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇంధన సరఫరాలో అంతరాయం కలగడంతో ఈ పరిస్థితి ఏర్పడినట్లు బంకు నిర్వాహకులు తెలిపారు. సరఫరా త్వరలోనే పునరుద్ధరించబడుతుందని,ఒకటి రెండు రోజుల్లో సమస్య పరిష్కారం అవుతుందని చెప్పారు. ఇంధనం అందుబాటులో లేకపోవడంతో రవాణా సేవలపై కూడా ప్రభావం పడింది. ఆటో, ట్రాక్టర్ డ్రైవర్లు తమ సేవలను తాత్కాలికంగా నిలిపివేయాల్సి వచ్చింది. విద్యార్థులు, ఉద్యోగులు తమ గమ్యస్థానాలకు చేరుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి ఇంధన సరఫరాను సక్రమంగా నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ సమస్య త్వరగా పరిష్కరించకపోతే రవాణా వ్యవస్థ పూర్తిగా స్థంభించే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అఖండ భూమి

ఆదివారం 26-04-2026

# అధిక రక్తపోటుకు కారణాలు ఏంటి అతిగా ఆలోచిస్తే బీపీ పెరుగుతుందా నిజం ఇదే!



ఈ రోజుల్లో అతిగా ఆలోచించడం చాలా సాధారణంగా మారిపోయింది. ఇది కేవలం మానసిక ఆరోగ్యాన్నే కాకుండా శారీరక ఆరోగ్యంపైనా ప్రభావం చూపుతుంది. అందుకే ఎక్కువగా ఆలోచించడం వల్ల రక్తపోటు పెరుగుతుందా లేదా అనే విషయాన్ని తెలుసుకోవడం అవసరం. మరి దీనిపై నిజం ఏమిటో తెలుసుకుందాం. నేటి వేగవంతమైన జీవితంలో, ఒత్తిడి, అతిగా ఆలోచించడం సర్వసాధారణం అవుతున్నాయి. చాలా మంది చిన్న విషయాల గురించి కూడా నిరంతరం ఆలోచిస్తూ ఉంటారు, దీనివల్ల మానసిక ఒత్తిడి పెరుగుతుంది. అతిగా ఆలోచించడం వల్ల మానసిక అలసట, ఆందోళన, నిద్రలేమి, ఏకాగ్రత లోపం వంటివి ఏర్పడవచ్చు. ఇది క్రమంగా శరీరంపై ప్రభావం చూపుతుంది. దీర్ఘకాలిక ఒత్తిడి హార్మోన్ల మార్పులకు కారణమై, హృదయ స్పందన రేటును ప్రభావితం చేస్తుంది. తరచుగా, ఒక వ్యక్తి చిరాకుగా భావిస్తారు. వారి రోజువారీ కార్యకలాపాలు ప్రభావితమవుతాయి. దీర్ఘకాలిక అతిగా ఆలోచించడం ఒక వ్యక్తి మానసిక సమతుల్యతను కూడా ప్రభావితం చేస్తుంది. ఈ అలవాటు మానసిక ఆరోగ్యాన్నే కాకుండా శారీరక ఆరోగ్యాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. దీనివల్ల, అతిగా ఆలోచించడం రక్తపోటును పెంచుతుందా అనే ప్రశ్న తలెత్తుతుంది. తెలుసుకుందాం.

**అతిగా ఆలోచించడం వల్ల రక్తపోటు పెరగవచ్చా?**

అతిగా ఆలోచించడం, ఒత్తిడి అనేవి శరీర సామర్థ్యానికి నేరుగా సంబంధం కలిగి ఉంటాయి. ఒక వ్యక్తి నిరంతరం ఆందోళన చెందుతున్నప్పుడు లేదా ఒత్తిడికి గురైనప్పుడు, శరీరంలో కొన్ని హార్మోన్లు చురుకుగా మారతాయి, ఇవి హృదయ స్పందన రేటు, రక్త ప్రసరణను ప్రభావితం చేస్తాయి. ఇది రక్తపోటుపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఇది అందరినీ ప్రభావితం చేయనప్పటికీ, దీర్ఘకాలిక ఒత్తిడి, అతిగా ఆలోచించడం ఈ సమస్యను మరింత తీవ్రతరం చేస్తాయి. అందువల్ల, మానసిక ఒత్తిడిని సకాలంలో నిర్వహించుకోవడం, మీ శరీరం ఇచ్చే సంకేతాలను విస్మరించకపోవడం ముఖ్యం.

**ఎలా నియంత్రించాలి?**

అతిగా ఆలోచించడాన్ని నియంత్రించుకోవడానికి, మీ దినచర్యలో మార్పులు చేసుకోవడం ముఖ్యం. మీ మనస్సును ప్రశాంతపరచడానికి సహాయపడే ధ్యానం, యోగా లేదా వ్యాయామం కోసం ప్రతిరోజూ కొంత సమయాన్ని కేటాయించండి. మిమ్మల్ని మీరు పనిలో నిమగ్నం చేసుకోండి. ప్రతికూల ఆలోచనలకు దూరంగా ఉండటానికి ప్రయత్నించండి. తగినంత నిద్రపోవడం కూడా ముఖ్యం, ఎందుకంటే అది మనసుకు విశ్రాంతినిస్తుంది. అవసరమైతే, నిపుణుడితో మాట్లాడటం కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. మానసిక ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం ముఖ్యం మీ శారీరక ఆరోగ్యం ఎంత ముఖ్యమో, మీ మానసిక ఆరోగ్యం కూడా అంతే ముఖ్యం. అతిగా ఆలోచించడం మానసిక ఒత్తిడిని పెంచుతుంది, ఇది క్రమంగా మీ శరీరంపై ప్రభావం చూపుతుంది. అందువల్ల, మీ భావోద్వేగాలను అణచివేయడానికి బదులుగా, విశ్రాంతి తీసుకుని వాటిని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించండి. సానుకూల ఆలోచనా విధానాన్ని, సమతుల్య జీవనశైలిని పాటించడం వలన మీరు మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉండటానికి సహాయపడుతుంది.

# ఎవరైనా స్పృహ కోల్పోతే, నీరు తాపుతున్నారా అయితే ప్రమాదాన్ని ఇంకా పెంచుతున్నట్టే




ఎవరైనా అకస్మాత్తుగా స్పృహ కోల్పోతే, మనం వెంటనే చేసే పని వారి ముఖంపై నీళ్లు చల్లడం లేదా నోటి ద్వారా నీటిని తాగించడానికి ప్రయత్నించడం. అయితే, అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తికి నీరు ఇవ్వడం అత్యంత ప్రమాదకరమని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మనం చేసే ఈ చిన్న పొరపాటు కొన్నిసార్లు ప్రాణాంతకం కావచ్చు. ఒక వ్యక్తి స్పృహలో లేనప్పుడు వారి శరీరం సాధారణంగా స్పందించదు, ముఖ్యంగా మింగే సామర్థ్యం దెబ్బతింటుంది. అటువంటప్పుడు మనం ఇచ్చే నీరు ఆహార నాళానికి బదులు శ్వాస నాళం ద్వారా ఊపిరితిత్తుల్లోకి చేరే ప్రమాదం ఉంది. దీనివల్ల శ్వాస ఆడక రోగి పరిస్థితి మరింత విషమించవచ్చు. అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తికి సరైన ప్రథమ చికిత్స ఎలా అందించాలో ఇక్కడ వివరంగా తెలుసుకోండి.

నీరు ఎందుకు ఇవ్వకూడదు?

వైద్యులు తెలిపిన వివరాల ప్రకారం ఒక వ్యక్తి అపస్మారక స్థితిలో ఉన్నప్పుడు వారి శ్వాసకోశ వ్యవస్థ రక్షణ యంత్రాంగం సరిగ్గా పనిచేయదు. వారికి నీరు ఇస్తే, ఆ నీరు ఊపిరితిత్తులలో చిక్కుకుపోయి ఆస్పిరేషన్ (ూాంజూఱతీఞఱశీఅ) కు దారితీయవచ్చు. దీనివల్ల ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్ లేదా శ్వాస నిలిచిపోయే ప్రమాదం ఉంది. ఉదాహరణకు, ఒక వ్యక్తి రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గడం (నఎజూశీస్త్రశ్రీఎఎవఎఱు) వల్ల స్పృహ కోల్పోతే, వారికి గ్లూకోజ్ అవసరం ఉంటుంది కానీ నీళ్లు తాగించడం వల్ల ఎటువంటి ప్రయోజనం ఉండదు, పైగా అది సమస్యను క్లిష్టతరం చేస్తుంది.

స్పృహ కోల్పోతే ఏం చేయాలి?

ఎవరైనా స్పృహ కోల్పోయినప్పుడు మొదటగా వారిని సురక్షితమైన చదునైన ప్రదేశంలో పడుకోబెట్టాలి. వారి చుట్టూ జనం గుమిగూడకుండా చూసి, గాలి ధారాళంగా అందేలా చూడాలి. రోగి శ్వాస తీసుకుంటున్నారో లేదో గమనించాలి. ఒకవేళ వాంతులు అవుతుంటే, అవి ఊపిరితిత్తుల్లోకి వెళ్లకుండా వారిని పక్కకు (=వషశీజవతీఎ జూశీంఞఱశీఅ) తిప్పి పడుకోబెట్టాలి. వారి బట్టలను వదులు చేసి, శరీరం చల్లబడకుండా చూడాలి. కొంత సమయం తర్వాత స్పృహ వచ్చినా వెంటనే నీళ్లు ఇవ్వకుండా, వారు పూర్తిగా కోలుకునే వరకు నిశితంగా గమనించాలి. ఒకవేళ వ్యక్తి పదే పదే స్పృహ తప్పుతుంటే ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఆసుపత్రికి తరలించాలి.

**అత్యవసర పరిస్థితుల్లో**

స్పృహ కోల్పోయిన వ్యక్తిలో శ్వాస లేకపోయినా లేదా నాడి అందకపోయినా, వెంటనే సీపీఆర్ (జూ= -- ఝతీఎఱశీజూబశ్రీఎశీఝతీఎ =వంబంఎఞ్ఞఱశీఅ) ప్రారంభించడం చాలా ముఖ్యం. అంబులెన్స్ వచ్చేలోపు అందించే ఈ ప్రథమ చికిత్స రోగిని మృత్యుముఖం నుండి కాపాడగలదు. గుండెపోటు, పక్షవాతం లేదా తీవ్రమైన వడదెబ్బ కారణంగా కూడా స్పృహ తప్పవచ్చు కాబట్టి ప్రతి నిమిషం విలువైనదిగా భావించాలి. కంగారు పడకుండా అప్రమత్తంగా ఉండి వైద్య సహాయం అందేలా చూడటమే మన మొదటి బాధ్యత. అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తికి నీరు తాగించాలనే ఆలోచన సహాయం కంటే హానికే ఎక్కువ అవకాశం ఇస్తుంది. సరైన ప్రథమ చికిత్స పద్ధతులు తెలుసుకోవడం ద్వారా మనం ఒక ప్రాణాన్ని కాపాడవచ్చు.

**గమనిక:** ఈ సమాచారం వైద్య నిపుణుల సలహాలు ఎమర్జెన్సీ ప్రోటోకాల్స్ ఆధారంగా రూపొందించబడింది. ఇది కేవలం అవగాహన కోసం మాత్రమే. ఏదైనా అత్యవసర పరిస్థితిలో వెంటనే 108 లేదా స్థానిక అంబులెన్స్ సేవలకు ఫోన్ చేయండి. మీకు సీపీఆర్ శిక్షణ లేకపోతే, ఫోన్ ద్వారా వైద్య నిపుణుల సూచనలు పాటిస్తూ సహాయం అందించండి. రోగి పరిస్థితిని బట్టి చికిత్స మారుతుంటుంది, కాబట్టి నిపుణుల పర్యవేక్షణ అత్యవసరం.

# నిద్రలో నోటితో శ్వాస తీసుకుంటున్నారా దాని వల్ల కలిగే నష్టాలేంటో తెలిస్తే షాకవుతారు



సాధారణంగా ముక్కు ద్వారా శ్వాస తీసుకోవడం వల్ల నోటిలో తేమ సమతుల్యంగా ఉంటుంది. కానీ నోటి ద్వారా శ్వాస తీసుకున్నప్పుడు లాలాజలం ఆవిరైపోయి నోరు పొడిబారిపోతుంది. దీనివల్ల దంతాలపై ఉండే రక్షణ పొర కరిగిపోయే ప్రమాదం ఉంటుంది. ఈ పరిస్థితి పళ్ళను పుచ్చిపోయేలా చేయడమే కాకుండా ఇతర దంత సమస్యలకు దారితీస్తుంది. చాలా మందికి నిద్రలో తెలియకుండానే నోరు తెరిచి శ్వాస తీసుకునే అలవాటు ఉంటుంది. అయితే ఈ చిన్న అలవాటు మీ దంతాల ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తుందని మీకు తెలుసా? నిద్రలో నోటి ద్వారా శ్వాస తీసుకోవడం వల్ల దంతక్షయం వచ్చే ప్రమాదం పెరుగుతుందని పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. నోటి లోపల ఉండే తేమ తగ్గిపోవడం వల్ల దంతాలను కాపాడే సహజ సిద్ధమైన రక్షణ వ్యవస్థ దెబ్బతింటుంది.

**బ్యాక్టీరియా వృద్ధి:** నిద్రలో నోరు తెరిచి ఉంచడం వల్ల నోటిలోని ఆమ్ల గుణాలు పెరుగుతాయి. సాధారణంగా నోటిలో ఉండాల్సిన స్థాయి కంటే ఆమ్లత్వం పెరిగినప్పుడు దంతాల మీద ఉండే ఎనామెల్ పొర మెత్తబడి కరిగిపోతుంది. దీనివల్ల దంతాలలోని ఖనిజ లవణాలు తగ్గిపోయి అవి బలహీనపడతాయి. దీనివల్ల పళ్ళు త్వరగా పుచ్చిపోవడం లేదా పళ్ళ మధ్య ఖాళీలు ఏర్పడటం వంటివి జరుగుతాయి. నిద్రలో ఇలా శ్వాస తీసుకోవడం వల్ల శరీరానికి అందాల్సిన ఆక్సిజన్ స్థాయిలో కూడా మార్పులు వచ్చే అవకాశం ఉంటుంది.

**నివారణ మార్గాలు:** ఈ సమస్య నుండి బయటపడాలంటే ముందుగా ముక్కు ద్వారా శ్వాస తీసుకోవడం అలవాటు చేసుకోవాలి. నిద్రపోయే భంగిమలో మార్పులు చేసుకోవడం వల్ల కొంతవరకు ఉపశమనం లభిస్తుంది. ఒకవేళ ముక్కు దిబ్బడ లేదా ఇతర శ్వాసకోశ సమస్యల వల్ల నోటితో శ్వాస తీసుకుంటుంటే వెంటనే వైద్యులను సంప్రదించాలి. రాత్రి పడుకునే ముందు దంతాలను శుభ్రంగా బ్రష్ చేయడం వల్ల బ్యాక్టీరియా వృద్ధిని అరికట్టవచ్చు. పళ్ళ మధ్య ఇరుక్కున్న ఆహార పదార్థాలను తొలగించడానికి ప్రత్యేకమైన దారం వాడటం మంచిది. పగటి సమయంలో తగినంత నీరు తాగడం వల్ల శరీరంలో తేమ శాతం పెరుగుతుంది. ఇది లాలాజలం ఉత్పత్తిని మెరుగుపరుస్తుంది. గాలిలో తేమ తక్కువగా ఉన్నప్పుడు పడకగదిలో హ్యూమిడిఫైయర్ వంటి పరికరాలను వాడటం వల్ల నోరు పొడిబారకుండా చూసుకోవచ్చు. దంతవైద్యులను క్రమం తప్పకుండా సంప్రదించి పళ్ళ ఆరోగ్యాన్ని పరీక్షించుకోవాలి. ఈ చిన్నపాటి జాగ్రత్తలు పాటించడం వల్ల దంతక్షయం నుండి తప్పించుకోవడమే కాకుండా మీ చిరునవ్వును శాశ్వతంగా కాపాడుకోవచ్చు.

# పుదీనా వీరికి విషంతో సమానం తినే ముందు ఈ విషయాలు తప్పక తెలుసుకోండి







వంటగదిలో ఎప్పుడూ పుదీనా వాసన గుమగుమలాడుతుంది. చట్నీలు, షర్బత్‌లు, మజ్జిగ.. ఇలా దేనిలోనైనా పుదీనా ఉంటే ఆ రుచే వేరు. పుదీనా చలువ చేస్తుందని, జీర్ణక్రియకు మేలు చేస్తుందని మనందరం భావిస్తుంటాం. అయితే అమృతం అయినా అతిగా తింటే విషమే అన్నట్లు.. పుదీనాను కూడా పరిమితికి మించి తీసుకుంటే ఆరోగ్య ప్రయోజనాల కంటే నష్టాలే ఎక్కువని నిపుణులు హెచ్చరిస్తున్నారు. గ్యాస్ట్రిక్ సమస్యలు – రివర్స్ ఎఫెక్ట్: సాధారణంగా అజీర్తిని పోగొట్టడానికి పుదీనా వాడుతుంటాం. కానీ అదే పుదీనా అతిగా తీసుకుంటే గ్యాస్ట్రో ఈసోఫాగియల్ రిఫ్లక్స్ డిసీజ్ అనే సమస్యకు దారితీయవచ్చు. పుదీనాలోని మెంతోల్ కడుపులోని కండరాలను సడలిస్తుంది. దీనివల్ల కడుపులోని ఆమ్లాలు వెనక్కి ప్రవహించి తీవ్రమైన గుండెల్లో మంట ఎసిడిటీకి కారణమవుతాయి. ఇప్పటికే కడుపులో అల్సర్లు లేదా తీవ్రమైన గ్యాస్ సమస్య ఉన్నవారు పుదీనాను అధికంగా తీసుకుంటే ఆ సమస్య మరింత జటిలమవుతుంది. గ్యాస్ట్రిక్ సమస్యలు – రివర్స్ ఎఫెక్ట్: సాధారణంగా అజీర్తిని పోగొట్టడానికి పుదీనా వాడుతుంటాం. కానీ అదే పుదీనా అతిగా తీసుకుంటే గ్యాస్ట్రో ఈసోఫాగియల్ రిఫ్లక్స్ డిసీజ్ అనే సమస్యకు దారితీయవచ్చు. పుదీనాలోని మెంతోల్ కడుపులోని కండరాలను సడలిస్తుంది. దీనివల్ల కడుపులోని ఆమ్లాలు వెనక్కి ప్రవహించి తీవ్రమైన గుండెల్లో మంట ఎసిడిటీకి కారణమవుతాయి. ఇప్పటికే కడుపులో అల్సర్లు లేదా తీవ్రమైన గ్యాస్ సమస్య ఉన్నవారు పుదీనాను అధికంగా తీసుకుంటే ఆ సమస్య మరింత జటిలమవుతుంది. రక్తపోటుపై తీవ్ర ప్రభావం: పుదీనాకు శరీరంలోని రక్తపోటును తగ్గించే గుణం ఉంది. ఇది అధిక రక్తపోటు ఉన్నవారికి మేలు చేసినప్పటికీ, మిగిలిన వారికి ఇబ్బందికరంగా మారవచ్చు. లో బీపీ ఉన్నవారు పుదీనాను డైట్‌లో ఎక్కువగా చేర్చుకుంటే రక్తపోటు మరింత పడిపోయి ఒక్కసారిగా నీరసం రావడం, కళ్లు తిరగడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. మీరు బీపీకి మందులు వాడుతున్నట్లయితే పుదీనా వాడకంలో అప్రమత్తంగా ఉండాలి. రక్తపోటుపై తీవ్ర ప్రభావం: పుదీనాకు శరీరంలోని రక్తపోటును తగ్గించే గుణం ఉంది. ఇది అధిక రక్తపోటు ఉన్నవారికి మేలు చేసినప్పటికీ, మిగిలిన వారికి ఇబ్బందికరంగా మారవచ్చు. లో బీపీ ఉన్నవారు పుదీనాను డైట్‌లో ఎక్కువగా చేర్చుకుంటే రక్తపోటు మరింత పడిపోయి ఒక్కసారిగా నీరసం రావడం, కళ్లు తిరగడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. మీరు బీపీకి మందులు వాడుతున్నట్లయితే పుదీనా వాడకంలో అప్రమత్తంగా ఉండాలి. చర్మ అలర్జీలు – శ్వాస ఇబ్బందులు: పుదీనాలోని మెంతోల్ కొందరి శరీర తత్వానికి అస్సలు పడదు. పుదీనా నూనెను లేదా రసాన్ని నేరుగా చర్మంపై ఎక్కువగా రాస్తే ఎర్రటి దద్దుర్లు, దురద వచ్చే అవకాశం ఉంది. పుదీనా ఘాటు వాసన వల్ల కొంతమందిలో తుమ్ములు రావడం లేదా శ్వాస తీసుకోవడంలో స్వల్ప ఇబ్బందులు కలగవచ్చు. ముఖ్యంగా ఆస్తమా బాధితులు దీనికి దూరంగా ఉండటమే ఉత్తమం. చర్మ అలర్జీలు – శ్వాస ఇబ్బందులు: పుదీనాలోని మెంతోల్ కొందరి శరీర తత్వానికి అస్సలు పడదు. పుదీనా నూనెను లేదా రసాన్ని నేరుగా చర్మంపై ఎక్కువగా రాస్తే ఎర్రటి దద్దుర్లు, దురద వచ్చే అవకాశం ఉంది. పుదీనా ఘాటు వాసన వల్ల కొంతమందిలో తుమ్ములు రావడం లేదా శ్వాస తీసుకోవడంలో స్వల్ప ఇబ్బందులు కలగవచ్చు. ముఖ్యంగా ఆస్తమా బాధితులు దీనికి దూరంగా ఉండటమే ఉత్తమం. గర్భిణీలు – బాలింతలకు హెచ్చరిక: గర్భధారణ సమయంలో పుదీనాను టీ రూపంలో వికారాన్ని తగ్గించడానికి వాడుతుంటారు. కానీ.. ప్రాచీన వైద్య శాస్త్రాల ప్రకారం.. పుదీనాను విపరీతంగా తీసుకోవడం గర్భాశయానికి రక్త ప్రసరణను ప్రేరేపిస్తుంది, ఇది కొన్ని అరుదైన సందర్భాల్లో ఇబ్బందులకు దారితీయవచ్చు. పాలిచ్చే తల్లులు పుదీనాను అతిగా తీసుకుంటే పాల ఉత్పత్తిపై ప్రభావం చూపే అవకాశం ఉందని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. గర్భిణీలు – బాలింతలకు హెచ్చరిక: గర్భధారణ సమయంలో పుదీనాను టీ రూపంలో వికారాన్ని తగ్గించడానికి వాడుతుంటారు. కానీ.. ప్రాచీన వైద్య శాస్త్రాల ప్రకారం.. పుదీనాను విపరీతంగా తీసుకోవడం గర్భాశయానికి రక్త ప్రసరణను ప్రేరేపిస్తుంది, ఇది కొన్ని అరుదైన సందర్భాల్లో ఇబ్బందులకు దారితీయవచ్చు. పాలిచ్చే తల్లులు పుదీనాను అతిగా తీసుకుంటే పాల ఉత్పత్తిపై ప్రభావం చూపే అవకాశం ఉందని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. కిడ్నీ వ్యాధులు ఉన్నవారు జాగ్రత్త: పుదీనాను అతిగా తీసుకోవడం వల్ల కిడ్నీ పనితీరుపై కూడా ప్రభావం పడవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కిడ్నీలో రాళ్లు ఉన్నవారు లేదా కిడ్నీ సంబంధిత సమస్యలు ఉన్నవారు పుదీనా ఆయిల్ లేదా పుదీనా సప్లిమెంట్లను తీసుకునే ముందు డాక్టర్ సలహా తీసుకోవడం తప్పనిసరి. దేనికైనా పరిమితి ముఖ్యం. ఎక్కువ తీసుకోకుండా రోజుకు 10 నుంచి 15 పుదీనా ఆకులను వాడటం వల్ల ఎలాంటి ఇబ్బంది ఉండదు. కిడ్నీ వ్యాధులు ఉన్నవారు జాగ్రత్త: పుదీనాను అతిగా తీసుకోవడం వల్ల కిడ్నీ పనితీరుపై కూడా ప్రభావం పడవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కిడ్నీలో రాళ్లు ఉన్నవారు లేదా కిడ్నీ సంబంధిత సమస్యలు ఉన్నవారు పుదీనా ఆయిల్ లేదా పుదీనా సప్లిమెంట్లను తీసుకునే ముందు డాక్టర్ సలహా తీసుకోవడం తప్పనిసరి. దేనికైనా పరిమితి ముఖ్యం. ఎక్కువ తీసుకోకుండా రోజుకు 10 నుంచి 15 పుదీనా ఆకులను వాడటం వల్ల ఎలాంటి ఇబ్బంది ఉండదు.

# ఉదయాన్నే కాఫీ, టీకి బదులు మజ్జిగ తాగి చూడండి మీ ఆరోగ్యానికి తిరుగుండదు!







మనలో చాలా మందికి బెడ్ టీ తాగనిదే రోజు గడవదు. ఉదయం లేవగానే టీ లేదా కాఫీ కడుపులో పడకపోతే, ఏ పనీ సాగదు కొందరికి. కానీ దీనివల్ల ఎసిడిటీ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అందుకే ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఖాళీ కడుపుతో కెఫీన్ తీసుకోవడం కంటే సహజ సిద్ధమైన మజ్జిగ తీసుకోవడం వల్ల శరీరానికి అమృతం లాంటి లాభాలు కలుగుతాయి. ఉదయాన్నే టీ లేదా కాఫీకి బదులుగా ఖాళీ కడుపుతో మజ్జిగ (దీబ్వతీఎఱశ్రీఎ) తాగడం వల్ల అద్భుతమైన ప్రయోజనాలు ఉన్నాయి. ముఖ్యంగా వేసవి కాలంలో ఇది ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. అవేంటో ఇక్కడ తెలుసుకోండి. జీర్ణక్రియకు అమృతం: ఖాళీ కడుపుతో గ్లాసు మజ్జిగ తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. మజ్జిగలో ఉండే ప్రోబయోటిక్స్ కడుపులోని మంచి బ్యాక్టీరియాను పెంచి, మలబద్ధకం, గ్యాస్ సమస్యలను దూరం చేస్తాయి. మజ్జిగలో లాక్టిక్ యాసిడ్ ఉంటుంది. ఇది జీర్ణక్రియను వేగవంతం చేస్తుంది. ఉదయాన్నే దీనిని తాగడం వల్ల కడుపు ఉబ్బరం, ఎసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. జీర్ణక్రియకు అమృతం: ఖాళీ కడుపుతో గ్లాసు మజ్జిగ తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. మజ్జిగలో ఉండే ప్రోబయోటిక్స్ కడుపులోని మంచి బ్యాక్టీరియాను పెంచి, మలబద్ధకం, గ్యాస్ సమస్యలను దూరం చేస్తాయి. మజ్జిగలో లాక్టిక్ యాసిడ్ ఉంటుంది. ఇది జీర్ణక్రియను వేగవంతం చేస్తుంది. ఉదయాన్నే దీనిని తాగడం వల్ల కడుపు ఉబ్బరం, ఎసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. శరీరానికి చల్లదనం: వేసవి కాలంలో శరీరం త్వరగా వేడెక్కుతుంది. మజ్జిగ ఒక సహజ సిద్ధమైన కూలెంట్‌లా పనిచేస్తుంది. ఇది శరీర ఉష్ణోగ్రతను నియంత్రించి, వడదెబ్బ తగలకుండా కాపాడుతుంది. ఉదయాన్నే నిద్రలేచిన తర్వాత పరగడుపున మజ్జిగ లేదా నీళ్లు తాగడం శరీరానికి మంచిది. ఇది శరీరాన్ని చల్లబరుస్తుంది. తాజాగా అనిపించేలా చేస్తుంది. శరీరానికి చల్లదనం: వేసవి కాలంలో శరీరం త్వరగా వేడెక్కుతుంది. మజ్జిగ ఒక సహజ సిద్ధమైన కూలెంట్‌లా పనిచేస్తుంది. ఇది శరీర ఉష్ణోగ్రతను నియంత్రించి, వడదెబ్బ తగలకుండా కాపాడుతుంది. ఉదయాన్నే నిద్రలేచిన తర్వాత పరగడుపున మజ్జిగ లేదా నీళ్లు తాగడం శరీరానికి మంచిది. ఇది శరీరాన్ని చల్లబరుస్తుంది. తాజాగా అనిపించేలా చేస్తుంది. ఎముకల బలం: ఇందులో క్యాల్షియం, విటమిన్ బి12, పొటాషియం పుష్కలంగా ఉండటం వల్ల ఎముకలు దృఢంగా మారుతాయి. మజ్జిగలో క్యాల్షియం సమృద్ధిగా ఉంటుంది. పాలు తాగడానికి ఇష్టపడని వారు మజ్జిగ తీసుకోవడం ద్వారా ఎముకల సాంద్రతను పెంచుకోవచ్చు. ఇది దంతాల ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. మీరు సన్నగా ఉన్నారు కాబట్టి మజ్జిగ తాగడం చాలా మంచిది. ఎందుకంటే మజ్జిగలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇది మీకు మంచి శక్తిని ఇస్తుంది. ఎముకల బలం: ఇందులో క్యాల్షియం, విటమిన్ బి12, పొటాషియం పుష్కలంగా ఉండటం వల్ల ఎముకలు దృఢంగా మారుతాయి. మజ్జిగలో క్యాల్షియం సమృద్ధిగా ఉంటుంది. పాలు తాగడానికి ఇష్టపడని వారు మజ్జిగ తీసుకోవడం ద్వారా ఎముకల సాంద్రతను పెంచుకోవచ్చు. ఇది దంతాల ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. మీరు సన్నగా ఉన్నారు కాబట్టి మజ్జిగ తాగడం చాలా మంచిది. ఎందుకంటే మజ్జిగలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇది మీకు మంచి శక్తిని ఇస్తుంది. బరువు తగ్గడానికి సహకారం: మజ్జిగలో క్యాలరీలు చాలా తక్కువ, పోషకాలు ఎక్కువ. ఇది తాగడం వల్ల కడుపు నిండుగా ఉన్నట్లు అనిపిస్తుంది. దీనివల్ల మీరు అనవసరమైన స్నాక్స్ తీసుకోకుండా ఉంటారు. ఫలితంగా బరువు తగ్గడం సులభమవుతుంది. మజ్జిగ అనేది పెరుగు నుండి తయారు చేయబడిన, నీటి శాతం అధికంగా ఉండే ఒక ప్రోబయోటిక్ ఆహారం. పాలలో ఉండే అన్ని పోషకాలు మజ్జిగలో ఉంటాయి. బరువు తగ్గడానికి సహకారం: మజ్జిగలో క్యాలరీలు చాలా తక్కువ, పోషకాలు ఎక్కువ. ఇది తాగడం వల్ల కడుపు నిండుగా ఉన్నట్లు అనిపిస్తుంది. దీనివల్ల మీరు అనవసరమైన స్నాక్స్ తీసుకోకుండా ఉంటారు. ఫలితంగా బరువు తగ్గడం సులభమవుతుంది. మజ్జిగ అనేది పెరుగు నుండి తయారు చేయబడిన, నీటి శాతం అధికంగా ఉండే ఒక ప్రోబయోటిక్ ఆహారం. పాలలో ఉండే అన్ని పోషకాలు మజ్జిగలో ఉంటాయి. చర్మ సౌందర్యం: ఇది శరీరంలోని విషతుల్యాలను (ఞశీఞఱఅం) బయటకు పంపి, చర్మం, జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. మజ్జిగలోని విటమిన్లు, ప్రోటీన్లు చర్మాన్ని లోపలి నుండి శుభ్రపరుస్తాయి. క్రమం తప్పకుండా మజ్జిగ తాగే వారిలో చర్మం కాంతివంతంగా మారుతుంది. ముఖంపై ముడతలు తగ్గుతాయి. మజ్జిగలో కొద్దిగా జీలకర్ర పొడి, సైంధవ లవణం లేదా అల్లం కలిపి తీసుకుంటే దాని రుచి, గుణాలు మరింత పెరుగుతాయి. రేపటి నుండి మీ రోజును ఒక గ్లాసు మజ్జిగతో ప్రారంభించి మార్పును మీరే గమనించండి. చర్మ సౌందర్యం: ఇది శరీరంలోని విషతుల్యాలను (ఞశీఞఱఅం) బయటకు పంపి, చర్మం, జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. మజ్జిగలోని విటమిన్లు, ప్రోటీన్లు చర్మాన్ని లోపలి నుండి శు భ్రపరుస్తాయి. క్రమం తప్పకుండా మజ్జిగ తాగే వారిలో చర్మం కాంతివంతంగా మారుతుంది. ముఖంపై ముడతలు తగ్గుతాయి. మజ్జిగలో కొద్దిగా జీలకర్ర పొడి, సైంధవ లవణం లేదా అల్లం కలిపి తీసుకుంటే దాని రుచి, గుణాలు మరింత పెరుగుతాయి. రేపటి నుండి మీ రోజును ఒక గ్లాసు మజ్జిగతో ప్రారంభించి మార్పును మీరే గమనించండి.

# మీరు చేసే ఈ చిన్న తప్పులు మీ దంతాలకు శాపంగా మారుతున్నాయని తెలుసా



దంతాల మీద ఉండే తెల్లటి పొర ఎనామెల్ మన పళ్లకు రక్షణ కవచంలా పనిచేస్తుంది. అయితే ఇటీవలి కాలంలో భారతీయులలో ఈ పొర వేగంగా క్షీణిస్తోందని దంత వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేవలం వృద్ధాప్యం వల్ల మాత్రమే కాకుండా, మనం నిత్యం చేసే కొన్ని పొరపాట్ల వల్ల కూడా పళ్ళు బలహీనంగా మారుతున్నాయని, తద్వారా తీవ్రమైన సెన్సిటివిటీ సమస్యలు తలెత్తుతున్నాయని తాజా అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి.

**దైనందిన అలవాట్లు:** చాలామంది పళ్ళు శుభ్రంగా ఉండాలనే ఉద్దేశంతో దంతాలను చాలా వేగంగా, గట్టిగా రుద్దుతుంటారు. ముఖ్యంగా గట్టి బ్రిజిల్స్ ఉన్న బ్రష్‌లను వాడటం వల్ల పళ్ళపై ఉండే సహజమైన ఎనామెల్ పొర క్రమంగా అరిగిపోతుంది. దీనివల్ల పళ ్ళ సెన్సిటివిటీకి గురై, చల్లని లేదా వేడి పదార్థాలు తీసుకున్నప్పుడు తీవ్రమైన నొప్పి వస్తుంది. మరోవైపు నేటి ఆధునిక ఆహారపు అలవాట్లు కూడా దంతాలకు ముప్పుగా మారాయి. అలాగే శరీరంలో తగినంత నీరు లేకపోవడం వల్ల లాలాజలం ఉత్పత్తి తగ్గి, నోటిలోని ఆమ్లాలు దంతాలను మరింతగా దెబ్బతీస్తాయి. లాలాజలం అనేది దంతాలకు సహజమైన రక్షణను అందిస్తుంది, కాబట్టి రోజంతా తగినంత నీరు తాగడం చాలా అవసరం.

**కృత్రిమ పద్ధతులు:** తెల్లని చిరునవ్వు కోసం సోషల్ మీడియాలో ప్రాచుర్యం పొందిన నిమ్మరసం, బేకింగ్ సోడా లేదా బొగ్గు వంటి ఇంటి చిట్కాలను పాటించడం దంతాల పాలిట శాపంగా మారుతోంది. ఇవి తాత్కాలికంగా పళ్ళను తెల్లగా చేసినప్పటికీ, వాటిలోని ఘాటైన పదార్థాలు ఎనామెల్‌ను శాశ్వతంగా తొలగిస్తాయి. ఒక్కసారి ఎనామెల్ పొర పోతే అది మళ్ళీ తిరిగి రాదు. అందుకే సాధారణ టూత్‌పేస్టుల కంటే దంతాల ఎనామెల్‌ను రక్షించే ప్రత్యేకమైన పేస్టులను వాడటం మంచిది. ఇవి కాకుండా ఆమ్లాల దాడి నుండి రక్షిస్తాయి. దంతవైద్యుల సలహాతో సరైన పద్ధతులను పాటించడం వల్ల మాత్రమే మన చిరునవ్వుతో పాటు దంతాల ఆరోగ్యాన్ని పదికాలాల పాటు కాపాడుకోగలం.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559